18 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## వైఎస్ఆర్ కడప
ఆదివారం 20 ఏప్రిల్ 2025 : పేజీలు 8


### నష్ట పోయిన అరటి రైతులకు...
# న్యాయం చేస్తాం



**వేముల మేజర్‌న్యూస్:** పులివెందుల నియోజకవర్గం వేముల మండలం లోని వేల్పుల గ్రామంలో శుక్రవారం సాయంకాలం ఈదురు గాలులకు దెబ్బతిన్న అరటి తోటలను తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి,టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పేర్ల పార్థసారథి రెడ్డి శనివారం ఉదయం పరిశీలించారు.అరటి పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం అని హెక్టార్ కి 35వేలు,మొక్కలునాటు.. మిగతా 4పేజీలో

### కాలుష్య రహితమే..
# లక్ష్యం

**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**స్వచ్ఛ దివస్ లో భాగంగా.. కడప నగరంలో "ఈ-చెక్" కార్యక్రమానికి శ్రీకారం**

**కడపలో స్వచ్ఛతా ర్యాలీ**



**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్**

స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధనలో భాగంగా వైఎస్ఆర్ కడప జిల్లాను కాలుష్య రహిత జిల్లాగా తీర్చిదిద్దుతామని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. శనివారం స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా.. ప్రభుత్వ విప్, కడప నియోజకవర్గ ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డితో కలిసి.. జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి ఈ-చెక్ (ఎలెక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ) కార్యక్రమాన్ని కడప నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జేసీ అదితి సింగ్, తెదేపా పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్. శ్రీనివాసులు రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కడప 7 రోడ్స్ నుండి స్వచ్ఛత ర్యాలీని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించగా... 1 టౌన్ సర్కిల్ వరకు సాగిన స్వచ్ఛతా ర్యాలీలోఅధికారులు, మహిళా సంఘాలు, మిగతా 2పేజీలో..

## గంగ కాల్వలకు..
# గ్రహణం!





**అనుమతులు లేకుండానే కాల్వలు పూడ్చి రోడ్డు నిర్మాణం**

**కాల్వల వెంటే భారీ వాహనాలతో మట్టి తరలింపు**

**దెబ్బతిని రూపురేఖలు మారిపోయిన కాల్వలు**

**ప్రాజెక్టు భూముల్లోనూ 20 అడుగుల లోతు గోతులు**

**స్పందించని తెలుగుగంగ అధికారులు**

**కడప బ్యూరో - మేజర్ న్యూస్**

జిల్లాలో మట్టి, గ్రావెల్ మాఫియా రెచ్చిపోతోంది. కొండలు..గుట్టలు..చెరువుల్లో ఇష్టానుసారంగా తవ్వకాలే కాకుండా కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన తెలుగుగంగ ప్రాజెక్టు కాల్వలు సైతం పూడ్చి వేస్తున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండానే కాల్వలపై రోడ్లు వేసి బహిరంగంగా భారీ వాహనాల్లో మట్టిని తరలిస్తున్నారు. ఈక్రమంలో కాల్వలు ధ్వంసం అయ్యాయి. రూపురేఖలు మారిపోయాయి. మైదుకూరు నియోజక వర్గంలోని మైదుకూరు, దువ్వూరు, ఖాజీపేట మండలాల్లో మట్టి అక్రమార్కులు సాగిస్తున్న విధ్వంసం అంతాఇంత కాదు. ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌ను సైతం అక్రమార్కులు తప్పుదోవపట్టిస్తున్నట్లు తెలుస్తోంది. నిబంధనల ప్రకారం నడుచుకోవాలని ఆయన చేసిన సూచనకు కొంత మంది తెలుగుతమ్ముళ్ళు వక్రబాష్యం చెబుతూ అక్రమాలకు పాల్పడుతున్నారు. విజిలెన్స్, మైనింగ్, రెవెన్యూ అధికారులకు ఎన్ని ఫిర్యాదులు అందినా వారిలో స్పందన కనిపించడం లేదు. ఫలితంగా తెలుగుగంగ కాల్వలు గుల్లవుతున్నాయి. (వార్త 2లో..)

### ఎమ్మెల్యే పుట్టాను తప్పుదోవ పట్టిస్తూ..



"అన్ని అనుమతులు ఉంటే, నిబంధనల ప్రకారమే మట్టిని తరలించుకోవాలని ఆయన చేసిన సూచనకు కొంత మంది తెలుగు తమ్ముళ్లు వక్రబాష్యం చెబుతున్నారు. మట్టి తరలింపునకు ఎటువంటి అనుమతులు లేకున్నా అధికారులను బెదిరిస్తూ పబ్బం గడుపుకుంటున్నారు. తమకు ఎమ్మెల్యే మట్టిని తోలుకోమని చెప్పారని చెప్పుకుంటూ ఇష్టానుసారంగా తవ్వకాలు సాగిస్తున్నారు."

### వక్ఫ్ సవరణ చట్టాన్ని
# రద్దు చేయాలి

**భారీ నిరసన ర్యాలీ చేపట్టిన ముస్లింలు**




**చెన్నూరు మేజర్‌న్యూస్:** ముస్లిం,మైనారిటీల హక్కులను హరిస్తున్న వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని ముస్లిం మైనారిటీలు డిమాండ్ చేశారు.శనివారం వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా ముస్లిం వక్ఫ్ జేఏసి ఆధ్వర్యంలో ముస్లింలు మిగతా 2పేజీలో..

### గోసంరక్షణ అందరి
# బాధ్యత



**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**

**ఎమ్మెల్యేలతో కలిసి ముక్తిదామం గోశాలను సందర్శించిన కలెక్టర్**

**దువ్వూరు - మేజర్‌న్యూస్**

గోవుల సంరక్షణ అందరి బాధ్యతని, పశు సంపదను పెంపొందించడానికి రైతులు ప్రజలు ప్రత్యేక శ్రద్ధ వహించి గ్రామాల్లో పూర్వ వైభవం తీసుకురావాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్నారు. శనివారం దువ్వూరు మండలం చల్లబసాయిపల్లి గ్రామం తెలుగుగంగ ఎస్ ఆర్- 1 కొండ ప్రాంతంలోని ముక్తిదామం గోశాలను మైదుకూరు ఎమ్మెల్యే ..2పేజీలో

### కొరియర్ డెలివరీ బాయ్...
# చేతివాటం

**ఎమ్మార్పీ రేటు కంటే డబ్బు అధికంగా వసూలు**

**గ్రామాలలో మహిళలే టార్గెట్‌గా వెళ్తున్న వైనం**

**అతడిపై పోలీసులు చర్యలు తీసుకోవాలి** (వార్త 4లో..)



సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా
ఆదివారం 20 ఏప్రిల్ 2025

# గంగకు కాల్వలకు గ్రహణం!

## వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలి



(మొదటి పేజీ తరువాయి)

చెన్నూరులో కదంతొక్కారు చెన్నూరులోని ఒకటోవ వార్డు నుండి చెన్నూరు పాతబస్టాండ్ మీదుగా తహసీల్దార్ కార్యాలయం వరకూ భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ముస్లిం జెఎసి నేతృత్వంలో జరిగిన ఈ ర్యాలీలో వక్ఫ్‌ను కాపాడండి, రాజ్యాంగాన్ని కాపాడండి, రక్షించండి అంటూ నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ చేశారు. అనంతరం తహసీల్దార్ సరస్వతిని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జెఎసి నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ చట్టాన్ని ముస్లిం,మైనారిటీలు తీవ్రంగా వ్యతిరేస్తున్నట్లు చెప్పారు. వక్ఫ్ ఆస్తులన్నీ ముస్లిం దాతలు తమ అభీష్టం మేరకు ముస్లిం సమాజం కోసం దానం చేశారని గుర్తుచేశారు. ఆ ఆస్తులు ప్రభుత్వాలకు సంబంధం లేదన్నారు.ఈ చట్టం వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పాదర్శకత, జవాబుదారీతనం, సామర్థ్యాన్ని పెంచడానికి ఉద్దేశించినది కాదన్నారు ఇది పూర్తిగా ముస్లింల ఆస్తులను దోచుకోవడానికెనని ముస్లింల మసీదులు స్మశానాలు దర్గాలు ఖాన్ కాణాలు ఈద్గాలు దోచుకోవడానికి ముస్లిం యోగక్షేమాలకు పూర్తిగా వ్యతిరేకమన్నారు. బిజెపి ప్రభుత్వం వచ్చినప్పుడు నుంచి ముస్లింలపై కక్షపూరితంగా మత వర్గం పై కక్ష అసూయ అన్ని విషయాలలో ముస్లింలను అగ్రకుతూనే వస్తున్నదన్నారు. బిజెపి దేశ ప్రజల మధ్య తమ రాజకీయ స్వలా భం కోసం విద్వేషాలను పెంచుతుందన్నారు. ప్రధాని మోదీ నల్ల చట్టాలు తెచ్చి ప్రజ లల్లో చిచ్చు పెట్టరాన్నారు.వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేసే వరకు ఉద్యమం కొన సాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు.ఈ నిరసన ర్యాలీలో మైనార్టీ నేతలు అన్వర్ భాష, హస్రత్, షబ్బీర్, అబ్దుల్ రబ్, వారిష్, జుమన్, గౌస్ పీర్‌లతో పాటు అధిక సంఖ్యలో మత పెద్దలు, ముస్లిం మహిళలు,ముస్లిం ప్రజలు పాల్గొన్నారు.

## గోసంరక్షణ అందరి బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

పుట్టా సుధాకర్ యాదవ్, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి లతో కలసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ...ముక్తిదామం గోశాలను సందర్శించడం సంతోషంగా ఉందన్నారు. మాది రైతు కుటుంబమని చిన్న తనంలో గోవులకు మేతకు తీసుకుళ్ళే వాళ్ళమని అన్నారు. ఇప్పటికీ మా గ్రామాల్లో మా అమ్మ గారు 35 గోవులను పెంచుతున్నారన్నారు. గోవులను పెంచడం శ్రద్ధగా నిర్వహించాల్సిన పని అన్నారు. అటువంటి పనిని ఇక్కడి కమిటీ సభ్యులు గ్రామస్తుల సహకారంతో నిర్వహించడం గొప్ప విషయం అన్నారు.గోశాల అభివృద్ధి లో బాగంగా కమిటీ సభ్యులు కోరిన మేరకు పశుగ్రాసం కోసం భూమినీ, రెండు బోర్ వెల్స్ ఏర్పాటుకు కృషి చేస్తాం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గోకులం పథకంలో భాగంగా ఇక్కడ మరిన్ని వసతులను కల్పిస్తామన్నారు. ప్రస్తుత కాలంలో వ్యవసాయంతో పాటు యాంత్రీకరణ కూడా పెరుగుతోందన్నారు. మూగ జీవాలను కూడా సదుపాయాలు కల్పించి వాటి రక్షణ చేపడితే మనిషి జీవితానికి నిజమై అర్ధం చేకూరుతుందన్నారు. ప్రాచీన కాలం నుండి గోవులను వినియోగించుకొని మనిషి మనుగడ సాగిస్తూ రావడం జరిగిందన్నారు. గోవుల పెంపకం మనందరి బాధ్యత అని గోశాలలను మరింత అభివృద్ధి చేసుకోవాలన్నారు. భవిష్యత్ తరాలకు ఇలాంటి కార్యక్రమాలను పరిచయం చేసి అవగాహన కల్పించి ముందుకు తీసుకెళ్లాలన్నారు. సాధ్యవంతమైన మేర గోశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ...గోశాల సందర్శించిన ప్రతిసారి ఆహ్లాదకరమైన ప్రశాంత అనుభూతి కలుగుతుందన్నారు. ముక్తిదామం గోశాలలో దాదాపు 350 గోవులను పెంచడం పుణ్య కార్యక్రమమని ఇందుకు కమిటీ వారికి ధన్యవాదాలు తెలిపారు. గ్రామస్తులు రైతులు దాతలు గోశాల అభివృద్ధికి తోడ్పాటున అందించాలన్నారు. గోశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ప్రొద్దుటూ రు ఎమ్మెల్యే వరదరాజు రెడ్డి మాట్లాడుతూ... గోవుల పెంపకంలో అందరి కలిసిక ట్టుగా పనిచేయాలన్నారు. గోవులకు పశుగ్రాసం అందజేయడానికి భూమిని కేటాయించాలని ఈ సందర్భంగా కలెక్టర్‌ను కోరారు. ఆవుల పెంపకం నాటి ప్రస్తుత కాలంలో తగ్గిందని రైతులు ప్రతి ఒక్కరూ కనీసం ఒక ఆవును పెంచాలన్నారు. సమాజ శ్రేయస్సుకు గోశాలలు తోడ్పడుతాయని అందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు. ముందుగా జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యేలతో కలిసి కొండ ప్రాంతంలోని భూములను పరిశీలించారు అనంతరం వారు గోశాలను సందర్శించి గోవులకు పశుగ్రాసం అందజేశారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు ఆర్డిఓ సాయి శ్రీ,పశుసంవర్ధక శాఖ జెడి శారదమ్మ, గోశాల కమిటీ సభ్యులు నిర్వాహకులు ప్రభాకర్ రెడ్డి జయరాం రెడ్డి, భాస్కర్ రెడ్డి, హరికృష్ణ, గ్రామస్తులు,స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## స్పందన సుబ్బరామిరెడ్డి అస్తమయం విచారకరం

### డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

**వేంపల్లె, మేజర్‌న్యూస్:** రైతు బాంధవుడు,పర్యావరణ ప్రేమికుడు, సంఘ సేవా పరాయణుడు, ప్రొద్దుటూరు వాస్తవ్యులు స్పందన సుబ్బరామి రెడ్డి పరమ పదించడం విచారకరమని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి అన్నారు. వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ సుబ్బరామి రెడ్డి స్పందన అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేశారన్నారు.ప్రొద్దుటూరు సహకార పాల కేంద్రం వ్యవస్థాపకులుగా, చైర్మన్ గా,ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ వ్యవస్థాపకుల్లో ప్రముఖునిగా అనేక ప్రజాహిత కార్యక్రమాలు చేశారన్నారు. ఆయన పవిత్రాత్మ కు పరమేశ్వరుడు ప్రశాంతిని ప్రసాదించాలని ప్రార్థించారు.ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు.

(కడప బ్యూరో - మేజర్ న్యూస్)

జిల్లాలో మైదుకూరు, బద్వేల్, ప్రొద్దుటూరు, పులివెందుల నియోజక వర్గాల మీదుగా జాతీయ రహదారుల నిర్మాణ పనులు సాగుతున్నాయి. అదేవిధంగా రాయచోటి- చాగలమర్రి హైవే రహదారి పనులు, పల్లెపండుగ కింద గ్రామీణరోడ్లు జిల్లాలో నిర్మాణంలో ఉన్నాయి. వీటన్నింటికి భారీగా మట్టి, గ్రావెల్ అవసరం. ఆయా నిర్మాణ సంస్థలు ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకుని ప్రభుత్వానికి రాయల్టీ చెల్లించి మట్టిని తరలించాలి. కానీ జిల్లా వ్యాప్తంగా ఎటువంటి అనుమతులు లేకుండానే మట్టి, గ్రావెల్‌ను తరలిస్తున్నారు. మైదుకూరు నియోజక వర్గంలోని ఖాజీపేట, బిమఠం, మైదుకూరు, దువ్వూరు మండలాల పరిధిలో, కమలాపురం నియోజక వర్గంలోని చింతకొమ్మదిన్నె, పెండ్లిమర్రి, వీరపునాయనిపల్లి, పులివెందుల నియోజక వర్గంలోని వేముల, వేంపల్లి, చక్రాయపేట వంటి మండలాల పరిధిలో ఈ తవ్వకాలు యధేశ్చగా సాగుతున్నాయి. ఎటువంటి అనుమతులు లేకుండానే ట్రాక్టర్లు, టిప్పర్లతో మట్టిని తరలిస్తున్నారు. అయితే ఈ మట్టి తరలింపుతో చెరువులు, కుంటలు, కాల్వలు ధ్వంసం అవుతున్నాయి. ప్రధానంగా మైదుకూరు నియోజక వర్గంలో తెలుగుగంగ కాల్వ రూపురేఖలు మారిపోతోంది. ఎటువంటి అనుమతులు లేకుండా తెలుగు కాల్వలు పూడ్చివేసి రోడ్లను నిర్మిస్తున్నారు. భారీ వాహనాలతో కాల్వల వెంట యధేశ్చగా మట్టిని తరలిస్తున్నారు. ఫలితంగా కాల్వలు భారీగా దెబ్బతిన్నాయి. ప్రస్తుతం మైదుకూరు సమీపంలో నిర్మాణంలో ఉన్న గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణ సంస్థ మాత్రం ఖాజీపేట, మైదుకూరు మండలాల్లోని చెరువుల నుంచి మట్టిని సేకరించుకునేందుకు అనుమతులు తీసుకుంది. అయితే అనుమతి పొందిన చెరువుల్లో ఒక చదరపు మీటర్ లోతు వరకు మాత్రమే మట్టిని తవ్వుకోవాల్సి ఉంది. కానీ కాంట్రాక్టర్లు ఈ నిబంధనను తుంగలో తొక్కారు. అక్రమంగా 20నుంచి 30 అడుగుల లోతు వరకు మట్టిని తవ్వి తరలిస్తున్నారు. మైదుకూరు మండలంలో గంజికుంట రెవెన్యూ పొలంలో తెలుగుగంగ ప్రాజెక్టుకు చెందిన భూములున్నాయి. సర్వేనంబర్ 1082,1086,1088,1094,1095 తరితర సర్వే నంబర్లలో భూములున్నాయి. ఈ భూముల నుంచి మట్టిని సేకరించుకునేందుకు నేషనల్ హైవే నిర్మాణదారులు అనుమతి పొందారు. కానీ అక్కడి తవ్వకాలు చూసి ప్రజలు ఆందోళన చెందుతున్నారు. నిబంధనలు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. భారీ యంత్రాలతో వందల వాహనాల్లో మట్టిని తరలిస్తున్నారు. అదేవిధంగా గడ్డమాయపల్లె రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 83లోని ప్రభుత్వ భూముల నుంచి కూడా ఇష్టానుసారంగా మట్టిని తరలిస్తున్నారు. నెల రోజులుగా రాత్రింబవళ్ళు భారీ వాహనాలతో తరలిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. అదేవిధంగా దూవ్వూరు మండల పరిధిలోని చింతకుంట రెవెన్యూపరిధిలో కూడా ఇదే విధమైన తవ్వకాలు సాగుతున్నాయి. ఇలాఒకటేమిటి పలు ప్రాంతాల్లోని చెరువుల్లో మట్టి తవ్వుతూ వాటి రూపురేఖలే మార్చేస్తున్నారు. ఖాజీపేట



మండలం నాగసానిపల్లి చెరువు నుంచి ఇటీవల మట్టి తరలింపు వివాదస్పదమైన విషయం తెలిసిందే. గ్రామస్థులు అడ్డుకున్నారు. దీంతో సమీపంలోని గుట్టను గుల్ల చేస్తున్నారు. భారీ వాహనాలతో పెద్ద ఎత్తున మట్టి తరలింపు సాగుతోంది.

### తెలుగుగంగ కాల్వ పూడ్చివేత..

గడ్డమాయపల్లె నుంచి మట్టిని తరలించేందుకు అనువుగా అక్రమార్కులు తెలుగుగంగ కాల్వను పూడ్చి వేశారు. చల్లబసాయపల్లె రిజర్వాయర్ నుంచి చెన్నముక్కపల్లికు తవ్విన తెలుగుగంగ ప్రధాన కాల్వను మట్టితో పూడ్డివేసి రోడ్డును నిర్మించుకున్నారు. కాల్వ పక్కనుంచే భారీ వాహనాలతో మట్టి తరలింపు జరుగుతోంది. దీని వల్ల వర్షాకాలంలో ఆయకట్టుకు తెలుగుగంగ కాల్వకు నీరు వదలడం కష్టంగా ఉంటుంది. ఇప్పటికే తెలుగుగంగకు చెందిన భూముల్లోనే అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న అక్రమార్కులు బరితెగించి ఏకంగా ప్రాజెక్టు కాల్వలను సైతం పూడ్డివేస్తున్నారు. అయినా తెలుగుగంగ అధికారుల్లో చలనం లేదు. స్థానిక రైతులు ఈ విషయంపై ఫిర్యాదులు చేసినా వారికేమీ పట్టనట్లే వ్యవహరిస్తున్నారు.

### ఎమ్మెల్యేను తప్పుదోవ పట్టిస్తూ..

కాగా కొంత మంది మట్టి, గ్రావెల్ అక్రమ తవ్వకందారులు స్థానిక ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌ను తప్పుదోవ పట్టిస్తున్నట్లు కనిపిస్తోంది. అన్ని అనుమతులు ఉంటే, నిబంధనల ప్రకారమే మట్టిని తరలించుకోవాలని ఆయన చేసిన సూచనకు కొంత మంది తెలుగు తమ్ముళ్లు వక్రబాష్యం చెబుతున్నారు. మట్టి తరలింపునకు ఎటువంటి అనుమతులు లేకున్నా అధికారులను బెదిరిస్తూ పబ్బం గడుపుకుంటున్నారు. తమకు ఎమ్మెల్యే మట్టిని తోలుకోమని చెప్పారని చెప్పుకుంటూ ఇష్టానుసారంగా తవ్వకాలు సాగిస్తున్నారు. అధికారులు సైతం వీరికే వత్తాసు పలుకుతున్నారు. గడ్డమాయపల్లె పరిధిలో సాగుతున్న మట్టి అక్రమ తవ్వకాల వ్యవహారాన్ని స్థానిక రైతులు రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్తే వారి నిర్లక్ష్యపు సమాదానం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.

## కాలుష్య రహితమే..లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, గ్రీన్ అంబాసిడర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ స్వచ్ఛ దివస్ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ శనివారాన్ని ఈ-చెక్ థీమ్ తో మనం వాడిన ఎలెక్ట్రానిక్ పరికరాల వ్య ర్థాలను సేకరించే కార్యక్రమంను చేపట్టడం జరుగుతోందన్నారు. ఆ మేరకు స్వచ్ఛత వైపు ఒక ముందడుగు వేద్దామన్నారు. వేస్ట్ మేనేజ్మెంట్ అంశానికి సంబంధించి ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రతి ఇంట్లో కూడా ఎలక్ట్రానిక్ వస్తువులు వాడుతూనే ఉంటారని, వాటి వ్యర్థాలను మన నివాస ప్రదేశాల్లో ఉంచుకోవడం ఎంతో ప్రమాదకరం అన్నారు. మన పరిస రాలను కూడా అవి విషపూరితం చేస్తాయని తెలిపారు. ప్రతి పౌరుడు మూడ వ శనివారాన్ని స్వచ్ఛ ఆంధ్రగా పాటించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మి ద్దామన్నారు. ప్రతి ఇళ్ళూ, ప్రతి కార్యాలయం, ప్రతి వాణిజ్య సముదాయంలో ఈ ఎలెక్ట్రానిక్ వ్యర్థం సేకరణ చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతినెల మూడవ శనివారాన్ని స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర పాటించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దామని పిలుపునిచ్చారు. ప్రతి నెలా స్వచ్ఛ దివస్ కార్యక్రమాల్లో భాగంగా జిల్లా అంతట పరిశుభ్రత కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని, తడి పొడి చెత్తలపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. ఈ వేస్ట్ ఎక్కువగా పట్టణ ప్రాంతాల్లో ఉంటుందని... దాని పునర్వినియోగంపై ప్రజల్లో అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. మన జిల్లాను ఆరోగ్య జిల్లాగా, కాలుష్య రహిత జిల్లాగా తీర్చడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు.

### మంచి ఆలోచనలతో ముందుకు వెళ్దాం..

ఎమ్మెల్యే మాధవి రెడ్డి మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారాన్ని స్వచ్ఛ ఆంధ్రా దివస్‌గా... నిర్ణయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని, అదికూడా.. మన జిల్లా నుండే మూడు నెలల క్రితం అమలు కావడం శుభపరిణామం అన్నారు. మంచి ఆలోచనలు, ఆరోగ్యవంతమైన శరీరం, స్వచ్ఛమైన వాతావరణం, ఇంటి దగ్గర, పనిచేసే చోట పరిశుభ్రతలతో మన రాష్ట్రాన్ని స్వర్ణ ఆంధ్రగా, స్వచ్ఛ ఆంధ్రగా, మన జిల్లాను స్వచ్ఛమైన కాలుష్య రహిత జిల్లాగా తీర్చిదిద్దుకుందామని పిలుపునిచ్చారు. ఈ మాసం లో "ఎలక్ట్రానిక్ వ్యర్థాల రీసైక్లింగ్"(ఈ వేస్ట్ రీసైక్లింగ్) అంశంతో పారిశుద్ధ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ప్రభుత్వం సూచించిన మేరకు. ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించి ప్రోగు చేసేందుకు కడప మున్సిపాలిటీలో ఒక అనువైన ప్రాంతాన్ని ఎంపిక చేశామని, నగరంలోని నివాసాల నుండి సేకరించిన ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరణ కేంద్రంలో అందజేయాలన్నారు. ఎలెక్ట్రానిక్ వేస్ట్ మొత్తాన్ని పునర్వినియోగం చేసేలా.. ప్రత్యేక పద్ధతుల ద్వారా ప్రాసెసింగ్ చేయడం జరుగుతుందన్నారు. ఎప్పటికప్పుడు ఎలక్ట్రానిక్ వ్యర్థాలను తొలగించడం ద్వారా. మన ఇంట్లో స్థలం కలిసి రావడంతో పాటు, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నెలకొల్పగలం అన్నారు. స్వచ్ఛాంధ్రప్రదేశ్ నినాదాన్ని ప్రజల్లోకి ఉధృతంగా తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, జెడ్పి సీఈవో ఓబులమ్మ, డిపివో రాజ్యలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు, వైద్య ఆరోగ్య, ప్రజారోగ్య శాఖల అధికారులు, ఇంజనీర్లు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, మహిళా సంఘాల సభ్యులు, విద్యార్థులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# అరటి మొక్కలకు రక్షణ కవచం ఈతమండలు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** అరటి పంట సంరక్షణ కోసం అన్నదాతలు సరికొత్త ప్రయోగం చేపడుతున్నారు. పంటకు రక్షణ కవచంగా ఈత మండలు ఉపయోగిస్తున్నారు. మొలక దశలో పంటను రక్షించుకోవాల్సిన అవసరం ఉంది. ఇందుకు పెద్ద పెద్ద చదువులు సాంకేతిక విద్య వంటి ఉన్నత చదువులు చదవాల్సిన అవసరం లేదని వారికి ఉన్న పరిజ్ఞానం మేరకు వివిధ రకాల పద్ధతులను పాటిస్తూ ఆశించిన ప్రయోజనాలను సాధిస్తున్నారు మన రైతులు. ఇందుకు అరటిపంట ఒక ఉదాహరణ. ప్రస్తుతం నియోజకవర్గ పరిధి లోని పలు ప్రాంతాల్లో రైతులు అరటిపంటరక్షణకుఈత మండలు ఉపయోగిస్తున్నారు. విపరీతమైన ఎండలకు అరటి పిలక ఎదగాలంటే చాలా కష్టం. అవి ఆదిలోనే చనిపోయే అవకాశం కూడా ఉందని రైతులు చెబుతున్నారు. ఈ స్థితిలో పిలక కొంత ఎదుగుదల వచ్చేవరకు ఈత మండలు ఉపయోగించడం కనిపిస్తోంది. పిలక దశలో ఈత మండలు ఇటువంటి పద్ధతులకు సుమారు ఎకరాకు ఐదు నుంచి 8 వేల రూపాయల వరకు ఖర్చు వస్తుందని రైతులు వెల్లడించారు. ఈత మండలు వేయడం వలన పందుల బెడద నుండి కూడా కాపాడుకోవచ్చని రైతులు చెప్తున్నారు. అదేవిధంగా వేరుశనగ పంటకు కూడా రైతులు సరికొత్త పద్ధతులను అనుసరిస్తున్నారు. ముఖ్యంగా ఇటీవల కాలంలో పంట పొలాలకు అడవి జంతువుల బెడద ఎక్కువైంది. ఈ స్థితిలో పంట చుట్ట గతంలో విద్యుత్ తీగలు వేసేవారు. అయితే అది ప్రాణాపాయం అని భావించిన రైతులు కొత్త పద్ధతులు ఎంచుకున్నారు. పొలం చుట్టూ చీరలు అమర్చడం చేస్తున్నారు. దీనివల్ల అడవి జంతువులు పంట పొలాల్లోకి రావని చెబుతున్నారు. ఇలా పంట రక్షణ కోసం రైతులు వివిధ రకాల పద్ధతులను పాటిస్తున్నారు.

# గుండెపోటుతో ఉపాధి హామీ కూలి మృతి



**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండలం మన్యం వారి పల్లి పంచాయతీ పరిధిలోని పార్వతీపురం కాలనీకి చెందిన చాట్ల పోలయ్య 43 సం. శనివారం ఉదయం ఉపాధి హామీ పనులకు వెళ్ళాడు ఆయన పనిచేస్తుండగా ఒక్కసారిగా కుప్పకూలి పడిపోయాడు వెంటనే కుటుంబ సభ్యులు కింద పడిపోయిన పోలయ్యను వైద్య నిమిత్తం బద్వేల్‌లోని హాస్పిటల్‌కు తీసుకువెళ్ళగా అతడిని పరిశీలించిన డాక్టర్ గుండెపోటు కారణంగా మృతి చెందాడని ధ్రువీకరించి కుటుంబ సభ్యులకు తెలపడంతో కుటుంబ సభ్యులు రోధిస్తూ మాకు దిక్కు ఎవరంటూ కన్నీరు మున్నీరయ్యారు. మృతునికి కుమారునితో పాటు తొమ్మిదేళ్ల కూతురు ఉంది కుమార్తెకు కూడా గుండెకు రంధ్రం ఏర్పడడంతో హాస్పిటల్స్ చుట్టూ తిరుగుతూ వైద్యం చేయించుకొని అతి కష్టం మీద ఇటీవలే కుమార్తెకు ఆరోగ్యం కుదుటపడింది అనుకునే లోపే ఇలా జరిగి కుటుంబ పెద్దను కోల్పోయామని కుటుంబ సభ్యులు విలపిస్తున్నారు మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు చాట్ల పోలయ్య మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# గ్రామ దేవరకు రెండు లక్షల విరాళం



**ముద్దనూరు మేజర్‌న్యూస్:** ముద్దనూరు మండలంలోని చెన్నారెడ్డి పల్లె గ్రామంలో 12 సంవత్సరాల తర్వాత జరుగుతున్న గ్రామ దేవర కార్యక్రమానికి ముద్దనూరు మండల నాయకుడు డాక్టర్ కటిక రెడ్డి మధుసూదన్ రెడ్డి రెండు లక్షల రూపాయలను విరాళంగా అందించారు. ముద్దనూరు3 ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మీకాంతమ్మ చేతులు మీదుగా ఈ విరాళాన్ని అందివ్వడం జరిగింది.

# వక్ఫ్ సవరణ చట్టంతో ముస్లింల ధార్మిక ఉనికికి పెద్ద ప్రమాదం



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** వక్ఫ్ సవరణ చట్టంతో ముస్లింల ధార్మిక ఉనికికి పెద్ద ప్రమాదమని ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు సభ్యుడు అబ్దుల్ సుభాన్ అన్నారు. శనివారం ప్రొద్దుటూరు పట్టణంలో పట్టణంలో వక్ఫ్ బోర్డ్ బిల్లు సవరణకు వ్యతిరేకంగా శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రొద్దుటూరు పట్టణం మట్టి మజీద్ వీధి నుండి పుట్టపర్తి సర్కిల్ వరకు ర్యాలీ సాగింది. అనంతరం శివాలయం సెంటర్ కి చేరుకొని బహిరంగ సభ నిర్వహించారు. పార్టీలకు అతీతంగా కదం తొక్కిన ముస్లింలు, వక్ఫ్ బోర్డ్ బిల్లు సవరణ రద్దు చేయాలని ముస్లిం ఆస్తులను కాపాడాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పుట్టపర్తి సర్కిల్ నందు జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ వక్ఫ్ సవరణ చట్టం రద్దయ్యే వరకు తమ పోరాటం ఆగదన్నారు. వక్ఫ్ సవరణ బిల్లు 2025 అమలైతే శవాలను పూడ్చడానికి స్మశానాలు కూడా ఉండవన్నారు. హిందూ దేవాలయ కమిటీల్లో ముస్లింలను అనుమతించని ప్రభుత్వాలు వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరులను ఎలా నియమిస్తారని ప్రశ్నించారు. ముస్లిం సమాజంపై కేంద్ర ప్రభుత్వానికి ఎందుకింత వివక్ష అన్నారు. 400 ఏళ్ల నాటి స్థలాలకు రిజిస్ట్రేషన్ పత్రాలు ఎలా వస్తాయన్నారు. ఇది ముస్లింల సమస్య కాదు.. రాజ్యాంగ సమస్య అన్నారు. వక్ఫ్ భూములను అంబానీ ఆదానీలకు కట్టబెట్టే కుట్ర జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎంలు చంద్రబాబు నాయుడు, నితీష్ కుమార్ మద్దతు ఇవ్వకుంటే వక్ఫ్ సవరణ బిల్లు వచ్చేదే కాదన్నారు. సార్వత్రిక ఎన్నికలు ఎప్పుడు వచ్చినా మన సత్తా చాటాలని, ముస్లిం సమాజానికి వ్యతిరేకంగా పనిచేసిన వారికి ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం చేరుకొని ఈ బిల్లు రద్దు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు ముస్లిం జేఏసీ నాయకులు మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఖాజామోహిద్దీన్, కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ ఇర్ఫాన్ బాష, సీనియర్ నాయకులు నజీర్, సలీం, షరీఫ్, అహ్మద్ హుస్సేన్, సిపిఐ రామయ్య, సుబ్బరాయుడు, పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# చింతకుంటలో ప్రత్యేక పూజలు - వృషభ రాజములకు బండలాగుడు పోటీలు

## విజేతగా నిలిచిన ఇరగంరెడ్డి లక్ష్మిరెడ్డి ఎద్దులు - నేడు గంగాభవానికి భక్తులు బోనాలు



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని చింతకుంట గ్రామంలో గత మూడు రోజులపాటు గంగ జాతర మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. రెండవ రోజు 19వ తేదీ శనివారం ఉదయం 11 గంటలకు జాంబవంతుని జల్లి స్నానము. ఆకు పూజ మరియు మధ్యాహ్నం రెండు గంటలకు గంగాభవాని అమ్మవారికి లోమడ వీర కృష్ణారెడ్డి ఇంటి దగ్గర నుంచి పానక పందారం నిర్వహించారు. శనివారం19 తేదీ న్యూ కేటగిరి వృషభ రాజములకు బండలాగుడు పోటీలు నిర్వహించారు. బండలాగుడు పోటీలలో వైయస్సార్ కడప జిల్లా కాజీపేట మండలం రౌత్ ఖాన్ పల్లె ఇరగంరెడ్డి లక్ష్మిరెడ్డి విజేతగా గెలుపొందిన ఎద్దులకు మొదటి బహుమతి 70వేల రూపాయలు అందజేశారు. రెండవ బహుమతిగా వైయస్సార్ కడప జిల్లా పెల్లిమర్రి మండలం బాలయ్య గారి పల్లె గ్రామానికి చెందిన నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి ఎద్దులు నిలిచాయి, వీరికి 50 వేల రూపాయలు అందజేశారు. మూడో బహుమతిగా వైయస్సార్ కడప జిల్లా దువ్వూరు మండలం దువ్వూరు గ్రామానికి చెందిన అందే గోపాల కృష్ణ ఎద్దులు గెలిచాయి, వీరికి 40 వేల రూపాయలు అందజేశారు.నాలుగో బహుమతిగా వైయస్సార్ కడప జిల్లా పొద్దుటూరులోని తిమ్మయ్య కాలనీకి చెందిన పాతకోట తేజేశ్వర్ రెడ్డి ఎద్దులు నిలిచాయి వీరికి30 వేల రూపాయలు అందజేశారు. ఐదో బహుమతిగా నంద్యాల జిల్లా మిడుతూరు మండలం అలగూరు గ్రామానికి చెందిన కట్టుబడి రోలీ మేడం ఎద్దులు నిలిచాయి వీరికి 20 వేల రూపాయలు అందజేశారు. ఆరో బహుమతిగా వైఎస్ఆర్ కడప జిల్లా చెన్నూరు మండలం ఓబులంపల్లె గ్రామానికి చెందిన సానుపు రెడ్డి సతీష్ కుమార్ రెడ్డి ఎద్దులు నిలిచాయి వీరికి10 వేల రూపాయలు బహుమతులు అందజేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.శ్రీరామ మహిళా కోలాట బృందం బ్రహ్మంగారి మఠం వారిచేనిర్వహించారు. అర్చకులు లక్ష్మి నరసింహయ్య స్వామి గంగాభవానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులందరూ స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందజేశామని గంగ భవాని కమిటీ సభ్యులు తెలిపారు

# వైవియులో ఎలక్ట్రానిక్ వ్యర్థాల నిర్వహణపై అవగాహన



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** భారతదేశంలో ఎలక్ట్రానిక్ వ్యర్థాలు పర్యావరణ సమస్యగా మారిపోవడమే కాదు ప్రజా ఆరోగ్యంపై తీవ్రమైన దుష్ప్రభావం చూపుతోందని వై.వీ.యూ ఎం.సీ,ఏ. సహఆచార్యులు కె. శ్రీనివాస రావు అన్నారు. వై.వీ.యూ జాతీయ సేవా పథకం విభాగం -9 ఆధ్వర్యంలో "ఎలక్ట్రానిక్ వ్యర్థాల ఇంపాక్ట్ ఆన్ ఎన్విరాన్మెంట్ అండ్ హెల్త్" అనే అంశం పై వైవీయూలో విద్యార్థులకు శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. కె. శ్రీనివాస రావు మాట్లాడుతూ భారతదేశంలో ఎలక్ట్రానిక్ వ్యర్థాల నిర్వహణ ఒక పెద్ద సవాలుగా మారిందన్నారు. దేశం ఎలక్ట్రానిక్ ఉత్పత్తులకు అతిపెద్ద మార్కెట్ కావడంతో ఈ-వ్యర్థాలు కూడా పెరిగాయని తెలిపారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలు, రీసైక్లింగ్ పై అవగాహన కల్పించారు. ఈ-వ్యర్థాల నియంత్రణ సరిగ్గా లేక ప్రజారోగ్యం దెబ్బతింటోందన్నారు. దేశంలో ప్రతి ఏటా 2 మిలియన్ టన్నుల ఎలక్ట్రానిక్ వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయని గణాంకాలతో వివరించారు. ఈ-వ్యర్థాల మానేజ్మెంట్ ఎలా చేయాలి, నియంత్రించుటకు పలు మార్గాలు సూచించారు. అధ్యాపకులు సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఈ వ్యర్థాల నిర్వహణ సరిగ్గా చేయకపోవటం వలన కాన్సర్, కిడ్నీ సమస్యలు వస్తాయన్నారు. భూమిలో సార వంతము పోయి రైతులకు పంట నష్టం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన అదనపు ఎస్పీ



**కడప క్రైం - మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాలతో జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో నిర్వహించారు. ఏఆర్ అదనపు ఎస్పీ బి.రమణయ్య ఆధ్వర్యంలో ఏఆర్ పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని జిల్లా పోలీసు కార్యాలయ పరిసరాలను పరిశుభ్రం చేయడంతో పాటు మొక్కలు నాటారు. భూమిపై కాలుష్యాన్ని తగ్గించేందుకు, ప్రాణవాయువు శాతాన్ని పెంచేందుకు, వర్షాలు పడేందుకు చెట్లు ఎంతగానో ఉపయోగపడతాయని ఏ.ఆర్ అదనపు ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐలు వీరేష్, శివరాముడు, ఆర్.ఎస్.ఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు



ఎంపీడీవో వెంకటరమణారెడ్డి

**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 2025-26 ఏడాదికిగాను చంద్రన్న స్వయం ఉపాధి పథకం కింద సబ్సిడీ రుణాల అందిస్తున్నట్లు ఎంపీడీవో వెంకటరమణారెడ్డి తెలిపారు. అర్హుత కలిగిన ఎస్సీ కులాల వారు ఆన్ లైన్ ద్వారా ఈ సబ్సిడీ రుణాలకు మే 10వ తేదీ లోపల దరఖాస్తు చేసుకోవాలి అన్నారు స్వయం ఉపాధి పథకాలైన మెడికల్ షాపు, ల్యాబ్ ఎలక్ట్రికల్ బ్యాటరీ చార్జింగ్ యూనిట్, ఎలక్ట్రిక్ ఆటో, ప్యాసింజర్ కారు(4విల్లర్) గూడ్స్ ట్రక్కు వర్మీ కంపోస్టు, సోలార్ ఎనర్జీ ప్రోడక్ట్ సెల్స్ ఇంటి లెసన్, బ్రిక్స్, జనరిక్ మెడికల్ షాపు బ్యూటీ పార్లర్, ఫోటో వీడియోగ్రఫీ స్టూడియో తదితర వాటికి దరఖాస్తులు చేసుకోవచ్చున్నారు దరఖాస్దారులు వయోపరిమితి 21 నుండి 50 లోపల ఉండాలన్నారు ఆధార్ రేషన్ కుల, ఆదాయధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేయాలన్నారు.

## ఉప్పలూరులో ర్యాలీ, మానవహారం



**ముద్దనూరు మేజర్‌న్యూస్:** ముద్దనూరు మండలంలోని ఉప్పలూరు గ్రామంలో స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం సందర్భంగా ర్యాలీ, మానవహారం కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని ముద్దనూరు ఎంపీడీవో ముకుందా రెడ్డి తెలిపారు. ఉప్పలూరు ఎంపీటీసీ సభ్యురాలు రేణుక ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు. సచివాలయ సిబ్బంది, ఉపాధి సిబ్బంది, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, గ్రామ ప్రజలతో పురవీధుల గుండా ర్యాలీ ని చేపట్టి, కూడలిలో మానవహారాన్ని ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేయించడం జరిగిందని ముద్దనూరు ఎంపీడీవో ముకుందా రెడ్డి వివరించారు.

## టిడిపి నాయకుడికి ఎమ్మెల్యే పరామర్శ



**వల్లూరు, మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదంలోగాయపడిన గోటూరు టిడిపి నాయకులు చావలి వెంకటసుబ్బయ్య కడపలోని బాలాజీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా శనివారం కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి పరామర్శించారు వెంకట సుబ్బయ్య రోడ్డు ప్రమాదం వల్ల గాయపడిన దెబ్బల నుంచి తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు ఎమ్మెల్యేతో పాటు వల్లూరు మండల టిడిపి అధ్యక్షులు లేబాక నాగేశ్వర రెడ్డి పరామర్శించారు నిన్న రాత్రి వల్లూరు మండలంగోటూరు సమీపన రోడ్డు ప్రమాదంజరిగింది..

## స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్రలో భాగస్వామ్యం కావాలి

ఎంపీడీవో తాహశీల్దార్ పిలుపు





**వల్లూరు మేజర్ న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగస్వాములు కావాలని ఎంపీడీవో రఘురాం, తాహసిల్దార్ శ్రీవాణి పిలుపునిచ్చారు, ప్రతి నెల మూడో శనివారంలో భాగంగా వల్లూరు తాహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో చెత్త చెదారం ఎత్తివేసి పరిసరాలను పరిశుభ్రం చేశారు, తాహశీల్దార్ శ్రీవాణి రెవెన్యూ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు, అలాగే వల్లూరు ఎంపీడీవో కార్యాలయంలో పనికిరాని ఎలక్ట్రికల్ వస్తువులు కంప్యూటర్ కీబోర్డ్ లు తదితర వాటిని ఏరి వేశారు ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలని కోరారు..

## ఖాదర్‌పల్లిలో పోలీస్ అధికారుల కార్డెన్ సెర్చ్



**చాపాడు మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పి ఈ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మైదుకూరు డిఎస్పి రాజేంద్ర ప్రసాద్, ట్రైనింగ్ డియస్పి టి.భవాని పర్యవేక్షణలో మండలంలోని ఖాదర్ పల్లి గ్రామంలో శనివారం పోలీసులు కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలో అనుమానితుల ఇళ్లల్లో, పరిసరాలను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. అనంతరం డియస్పి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే రికార్డులు లేని ద్విచక్ర వాహనాలను పరిశీలించారు. మీ గ్రామంలో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని గ్రామస్థులకు తెలిపారు.కొత్త వ్యక్తులు ఎవరైనా మీ గ్రామంలో వెహికల్స్ తీసుకొని వచ్చి తక్కువ రేటుకు ఇస్తామంటే కొనవద్దని, పరిచయం లేని ఒంటరిగా గ్రామంలోనికి వచ్చిన వ్యక్తులకు ఆవాసం కల్పించవద్దని ఆలా వచ్చిన వారి వివరాలు స్థానిక పోలీస్ లకు తెలిజేయాలనీ డియస్పి సూచించారు.ఈ కార్యక్రమంలొ మైదుకూరు రూరల్ సిఐ. శివశంకరయ్య,, అర్బన్ సిఐ శ్రీహరి, చాపాడు ఎస్ఐ చిన్న పెద్దయ్య, సిఐలు, ఎస్ఐ లు, ఏఎస్ఐ లు మరియు 130మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నష్ట పోయిన అరటి రైతులకు న్యాయం చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

కోవడానికి కూడా పరిహారం అందజేస్తామని అన్నారు. నష్టపోయిన రైతాంగానికి వెన్నుదన్నుగా ఉంటామని రైతులను అన్ని విధాల ఆదుకుంటాం అని, పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తరుపున ఆర్థిక సహాయం అందజేస్తామని అధికారుల నివేదిక ప్రకారం పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందజేస్తమని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి,స్థానిక వి హెచ్ ఏ ప్రసన్న రెడ్డి ,రైతులు ఉన్నారు

## కె. అగ్రహారంలో ఘనంగా అంకాలమ్మ విగ్రహ ప్రతిష్ఠా ఉత్సవాలు



**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** ఖాజీపేట మండలం కె. అగ్రహారం గ్రామం లో నూతనంగా నిర్మించిన అంకాలమ్మ గుడిలో విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు శుక్రవారం నాడు ప్రారంభమయ్యాయి. బ్రహ్మశ్రీ శివశంకర్ శర్మ బ్రహ్మత్వమున లోకేష్ శర్మ గారి ఆచార్యత్వమున జరుగుతున్న విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం ప్రాతఃకాల పూజ, గణపతి పూజ ,నవగ్రహ పూజ, చండీ హోమం, రుద్రాభిషేకం తదితర పూజలు జరిపి మధ్యాహ్నం గ్రామోత్సవం నిర్వహించారు సాయంత్రం దీక్ష హోమము శాంతి పాస్టిక హోమము, పుష్పాదివాసము, క్షీరాధివాసము, ధాన్యాతివాసము ,సయ్యాదివాసము తదితర పూజలు నిర్వహించారు అలాగే ఆదివారం యంత్ర ప్రతిష్ట, అమ్మవారి విగ్రహ ప్రతిష్ట ,శిఖర కలశ ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, బలిహరణము తదితర కార్యక్రమాలు జరుగునని కమిటీ వారు తెలిపారు. ఈ విగ్రహ ప్రతిష్ట లో భాగంగా అగ్రహారం వైకాపా నాయకులు , ఎంపీటీసీ జంగిటి శివప్రసాద్ ఆహ్వానం మేరకు శనివారం నాడు మాజీ ఏపీఐఎసి డైరెక్టర్ దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డి మండల వైకాపా నాయకులు ఇరగం రెడ్డి నాగేశ్వర్ రెడ్డి లు ప్రతిష్ట ఉత్సవాలకు హాజరయ్యి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వాదాన్ని పొందారు. ఉత్సవ వేడుకల్లో మాజీ ఆప్కో చైర్మన్ గుజ్జల శ్రీను , ఖాజీపేట వైకాపా మండల కన్వీనర్ దుగ్గిరెడ్డి మురళీమోహన్ రెడ్డి , కొత్తపేట ఎంపీటీసీలు చంద్రశేఖర్ రెడ్డి, భూమాయపల్లి బాబు రెడ్డి, సర్పంచులు గోపిరెడ్డి పెద్దిరెడ్డి, కొత్తపేట గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు జరిగిన మూడు రోజులపాటు మైదుకూరు నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గుండ్లకుంట శ్రీరాములు గారు భక్తాదులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## విద్యార్థులను అభినందించిన హెచ్.ఎం. గోశెట్టి రామ మోహన్



మైదుకూరు, మేజర్‌న్యూస్ : కడప శంకరాపురం స్కౌట్ హాల్ నందు స్కౌట్ తృతీయ టెస్టింగ్ క్యాంప్‌లో జిల్లా స్థాయిలోఉత్తీర్ణత సాధించి సర్టిఫికెట్‌లు పొందిన పాఠశాల స్కౌట్ విద్యార్థులను అభినందించిన మైదుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్.ఎం. గోశెట్టి రామ మోహన్ స్కౌట్ మాస్టర్ మూడే సురేంద్ర నాయక్, పీడీ చంద్రావతి, సీనియర్ ఉపాధ్యాయులు లింగాల సూర్యనారాయణ రెడ్డి, ఆవుల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## కొరియర్ డెలివరీ బాయ్ చేతివాటం

**అట్లూరు, మేజర్‌న్యూస్:** ప్రజలు గ్రామాలు పట్టణాలు అనే తేడా లేకుండా చదువుతో సంబంధమే లేకుండా ఇప్పుడు ఎక్కువగా ఆన్లైన్ షాపింగ్‌కి అలవాటు పడిపోయారు ఎందుకంటే ఆ సమయాన్ని వేరొక పనికి వెచ్చిస్తున్నారు ఇంట్లోనే కూర్చుని చేతిలోకి స్మార్ట్ ఫోన్ తీసుకొని వారికి అవసరమయ్యే వస్తువులను ఆన్లైన్ లో ఆర్డర్ పెట్టుకుని డబ్బులు ఆన్లైన్ లో చెల్లిస్తే చాలు ఇంటికే సరాసరి వచ్చేస్తున్నాయి అందువల్ల ఆన్లైన్ షాపింగ్‌కి ప్రజలు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు ఇదే అదునుగా కొంత మంది కొరియర్ డెలివరీ బాయ్‌లు ఎక్కడో ఒకచోట చేతివాటం ప్రదర్శిస్తున్నారని వింటూనే ఉంటాం సరిగ్గా అలానే జరుగుతోంది వివరాల్లోకి వెళితే అట్లూరు మండలంలోని పలు గ్రామాల్లోని ప్రజలు రోజూ ఎవరో ఒకరు ఆన్లైన్ షాపింగ్ చేస్తూనే ఉంటారు మీ షో, అమెజాన్ , ఫ్లిప్కార్ట్ వివిధ రకాల యాప్ ద్వారా ఆన్లైన్ షాపింగ్ చేస్తూనే ఉంటారు మండలంలోని వేమలూరు గ్రామానికి చెందిన ఓ గృహిణి మీ షో ద్వారా గత బుధవారం రెండు వస్తువులను ఆర్డర్ చేసింది ఆర్డర్ చేసిన వస్తువుల ఎమ్మార్పీ రేటు కంటే ఎక్కువ డబ్బు ఇవ్వాలని గృహిణిని అడిగాడు ఎందుకు ఇవ్వాలని ఆమె ప్రశ్నించిందంతో ఆమెతో దురుసుగా ప్రవర్తించాడని ఆమె పేర్కొంది ఆమె కొరియర్ ఎక్స్ప్రెస్ బీస్ కొరియర్ సెంటర్ నుండి తీసుకొచ్చిన వచ్చిన డెలివరీ బాయ్ అమర్యాదగా ప్రవర్తించాడని ఆ మహిళ పేర్కొంది పోలీసులు అతనిపై చర్యలు తీసుకోవాలని కోరారు ఆ కొరియర్ డెలివరీ బాయ్ పల్సర్ బైక్ బ్లాక్ కలర్ బండి పై క్యాప్ పెట్టుకుని పై కొరియర్లను డెలివరీ చేస్తుంటాడని కొరియర్ రేటు కంటే అధికంగా డబ్బులు ఇవ్వాలని అడుగుతున్నాడని డబ్బులు ఎంఆర్పి రేటు కంటే ఎక్కువ ఎందుకు ఇవ్వాలని ప్రశ్నిస్తే పొంతన లేని సమాధానాలు చెప్తూ అమర్యాదగా దురుసుగా ప్రవర్తిస్తున్నాడని అతడి పై పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు అలాగే బద్వేల్ లోని ఎక్స్ప్రెస్ బీస్ కొరియర్ సెంటర్ నిర్వాహకులపై కూడా పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరింది ఇలాంటివారిని కొరియర్ బాయ్‌లుగా నియమించుకున్నందుకు చర్యలు తీసుకోవాలని కోరారు

## రామలింగేశ్వర స్వామికి గజ వాహన సేవ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక రామేశ్వరంలోని శ్రీ రాజరాజేశ్వరి దేవి సమేత శ్రీ ముక్తి రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీధర్, దేవస్థానం పాలకమండలి చైర్మన్ మార్తల రాజారెడ్డి, పాలక మండలి కమిటీ సభ్యులు మరియు ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా తొమ్మిదవ రోజు శుక్రవారం ఉదయం 7 గంటలకు ప్రధాన కలశ పూజ, హోమం, అనంతరం ప్రసాద వితరణ నిర్వహించారు. సాయంత్రం దేవస్థానం నందు లలితా సహస్రనామ స్తోత్ర కుంకుమార్చన, దశ హారతులు అనంతరం ప్రసాద వితరణ నిర్వహించారు. అనంతరం రాత్రి 8 గంటలకు స్వామి వారు గజ వాహనంపై రామేశ్వరం పుర వీధుల్లో మేళతాళాలు, మంగళ వాయిద్యములతో వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు.




# ఆర్డీవో ఆధ్వర్యంలో బూతుల ఆఫీసర్లకు సూపర్వైజర్లకు శిక్షణ

బద్వేల్ టౌన్ మేజర్ న్యూస్ శనివారం బద్వేల్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం నందు రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ అధ్యక్షతన అట్లూరు, బద్వేల్, బి.కోడూరు గోపవరం మండలాలకు సంబంధించిన బూతు లెవెల్ ఆఫీసర్లు సూపర్వైజర్లకు ఎలక్షన్స్ విధులకు సంబంధించి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో తహాశీల్దార్, బద్వేల్ ఉదయభాస్కర్ రాజుగారు ఎలక్షన్ డిప్యూటీ తహాశీల్దార్ ప్రసన్న లక్ష్మీ నాలుగు మండలాల ఎలక్షన్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీ లక్ష్మీనరసింహస్వామికి పూజాది కార్యక్రమాలు

బద్వేల్ మేజర్ న్యూస్.. నియోజకవర్గం వల్లేరవారి పల్లె గ్రామంలో వెలిసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో భక్తిశ్రద్ధలతో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి పూజాభిషేకాలను ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. దేవ స్థానం నందు చైత్రమాసం ఆరంభంతో మూడవ శనివారం సందర్భంగా స్వామి వారికి పలు రకాల పుష్పలతో పూజ కార్య క్రమం నిర్వహించడం జరిగినది, అలం కరణలో ఉన్న లక్ష్మీ నరసింహ స్వామిని భక్తులు కన్నుల పండుగ దర్శించుకుని తరించారు. అనంతరం స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కార్యక్రమాన్ని వీడియో కాల్ ద్వారా పలువురు ప్రముఖులు, జబర్దస్త్ ఆర్టిస్టులు,దర్శించుకున్నారు, హాజరైన భక్తుల కు తీర్థ ప్రసాదాలను అందజేయడం జరిగింది.ఆలయ పూజారి పెంచలయ్య ఆధ్వ ర్యంలో కార్యక్రమం అత్యంత వైభవంగా జరి





గింది. ప్రతి వారం జరిగే ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరవుతారు. ప్రధానంగా స్వామిని దర్శించుకోవడం వల్ల పూర్వజన్మ పాప కర్మలు, పితృశాప దోషాలు, గండాంతర దోషాలు కూడా తొలగిపోతాయి. మనకు ఉన్నటువంటి ఎన్నో బాధల నుంచి విముక్తి కలిగి మనసుకు మనశ్శాంతి, ప్రశాంతత కలుగుతుంది. లక్ష్మీనరసింహ స్వామి భక్తులు ప్రతి ఒక్కరు స్వామి వారి అభిషేక కార్య క్రమంలో పాల్గొని స్వామివారి అభిషేకాన్ని వీక్షించి స్వామివారి సంపూర్ణ ఆశీర్వచనం పొందగలరని తెలియజేసారు,శ్రీ లక్ష్మి నరసింహ కుటుంబం సభ్యులు అన్నప్రసాద కైంకర్యం నిర్వహించారు,ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొనడం జరిగినది.

# 26న రౌండ్ టేబుల్ సమావేశం

కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ బీసీ యునైటెడ్ నేషనల్ ఫ్రంట్ ఆధ్వర్యంలో ఈ నెల 26 తేదీన ఉదయం 10 గంటలకు వైయస్సార్ ప్రెస్ క్లబ్ లో జరగబోవు రౌండ్ టేబుల్ సమావేశానికి వివిధ రాజకీయ పార్టీల నేతలకు ప్రజా సంఘాలకు ఆహ్వానం అందజేస్తున్న బీసీ యునైటెడ్ నేషనల్ ఫ్రంట్ నేతలు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్న నేటికీ దేశ జనాభాలో 60 శాతంగా ఉన్న బీసీ కులాలకు చెందిన ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా, విద్య పరంగా, రాజకీయ పరంగా వెనుకబడి ఉన్నారు దీనికి ప్రధాన కారణం ఈ దేశాన్ని పరిపాలిస్తున్న పాలకులదే. ఎన్నికల సమయంలో ఓటు బ్యాంకు రాజకీయాలకు బీసీలను పావులుగా వాడుకొని, బీసీ ఓట్లు వేసుకునే దిశగా అడుగులు వేస్తూ సీట్ల కేటాయింపుల్లో దగా మోసం చేస్తున్నారు. కుల జనగణన చేపట్టాలని,బీసీ కులాలకు 52% రిజర్వేషన్లు, జనాభా శాతం ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలి.



సామాజిక న్యాయం, విద్యా, ఉద్యోగ అవకాశాలలో సమానత్వం కోసం జరగబోయే పోరాటాలకు మీ అమూల్యమైన నలహాలు, సూచనలు, భవిష్యత్తు కార్యాచరణకై కడప ప్రెస్ క్లబ్ నందు జరుగు రౌండ్ టేబుల్ సమావేశంలో తమరు ప్రత్యక్ష భాగస్వామ్యం కావాలని బీసీ యునైటెడ్ నేషనల్ ఫ్రంట్ మీకు ఆహ్వానం పలుకుతుందన్నారు



# ఈ వ్యర్థాల పట్ల అవగాహన కలిగి ఉండుట మన బాధ్యత

### ప్రిన్సిపల్ చెరసాల యోగాంజనేయులు

వేంపల్లె, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారంగా "స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర" కార్యక్రమంలో భాగంగా " ఈ వ్యర్థాల పట్ల అవగాహన కలిగి, వాటి వల్ల కలిగే దుష్ఫలితాలను, తిరిగి వినియోగించుటలో ఉన్న పద్ధతులను" ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. యోగాంజనేయులు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఈ వ్యర్థాల మీద స్లోగన్స్ తయారు చేసి విద్యార్థులను అప్రమత్తం చేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఓబుల్ రెడ్డి అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఎస్ నాగేంద్ర, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# 23న పదో తరగతి ఫలితాల విడుదల



కడప మేజర్ న్యూస్ పదో తరగతి ఫలితాల ముహూ ర్తం ఖరారైంది. ఇప్పటికే ఏపీలో ఇంటర్ ఫలితాలు ప్రకటించారు. రెండు రాష్ట్రాల్లోనూ పదో తరగతి మూల్యాంకనం పూర్తయింది. తెలంగాణలో పదో తరగతి ఫలితాల ప్రకటన వేళ గ్రేడింగ్ విధానం పైన అధికారులు ప్రభుత్వం నుంచి స్పష్టత కోరుతున్నారు. ఇటు పదో తరగతి ఫలితాలను విడుదల తేదీ వెల్లడించారు. ఫలితాలను అధికారిక వెబ్ సైట్లతో పాటుగా మార్కుల మెమోలను అభ్యర్థుల వాట్సాప్ కు పంపేలా నిర్ణయం తీసుకున్నారు. ఫలితాల తేదీ అధికారికంగా రావటంతో ఇప్పుడు పేరెంట్స్ అలర్ట్ అవుతున్నారు. ఈ నెల 23న ఫలితాలు ఏపీలో పదో తరగతి ఫలితాలు ఈ నెల 23న విడుదల చేసేందుకు కార్యాచరణ సిద్ధమైంది. ఏపీలో ఈ ఏడాది పబ్లిక్ పరీక్ష లకు 6, 19,275 మంది రెగ్యులర్ విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో ఆంగ్ల మాధ్యమానికి సంబంధించి 5,64,064 మంది ఉండగా, తెలుగు మాధ్యమంలో 51,069 మంది విద్యార్థులు పరిక్ష రాసారు. ఫలితాలను మనమిత్ర వాట్సప్ ద్వారా పొందే అవకాశం. కల్పిస్తున్నట్లు అదికారులు వెల్లడించారు. ఫలితాల కోసం విద్యార్థులు వాట్సాప్ నెంబ ర్ 8552300009 లేదా అధికారిక వెంట %http://www. bse.ap. gov.in% ద్వారా అందుబాటులోకి తేనున్నారు

# ప్రతి లబ్ధిదారునికి రేషన్ అందివ్వాలి

### ఆర్డీఓ చిన్నయ్య



వేంపల్లె, మేజర్ న్యూస్: ప్రతి లబ్ధిదారునికి డీలర్లు రేషన్ అందివ్వాలని పులి వెందుల ఆర్డీవో చిన్నయ్య పేర్కొన్నారు. శనివారం వేంపల్లెలోని చింతల మడుగుపల్లె, కాలేజీ రోడ్డులో ఉన్న రేషన్ షాపులను పులివెందుల ఆర్డీవో చిన్నయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. రేషన్‌కు సంబంధించిన రికార్డులను కూడ తనిఖీ చేసి స్టాక్ వివరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆర్డీవో చిన్నయ్య మాట్లాడుతూ ప్రతి నెల కార్డుదారులకు రేషన్ అందలేదని పిర్యాదులు అందితే అలాంటి డీలర్లుపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ముందుగా గ్రామస్థులకు ఆయా రేషన్ షాపుల్లో రేషన్ బియ్యం సరఫరా చేయాలని కోరారు. ఇతర మండలాల్లో ఉన్న ప్రజలకు ముందుగా ఇవ్వరాదని బ్లాక్ లిస్టులో ఉన్న బియ్యాన్ని వారికీ పంపిణీ చేయాలని కోరారు. ఇతర గ్రామాల్లో, మండలాల్లో ఉన్న వారికి బియ్యం పంపిణీ చేయడం వలన ఆయా రేషన్ షాపుల పరిధిలో ఉన్న వారికి బియ్యం పంపిణీ కావడం లేదని లబ్ధిదారుల నుండి పిర్యాదు వస్తున్నట్లు చెప్పారు. కాబట్టి ముందుగా ఆయా రేషన్ షాపుల పరిధిలో ఉన్న కార్డు దారులకు బియ్యం పంపిణీలో ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రేషన్ బియ్యం పంపిణీలో అవకతవకలకు పాల్పడితే అలాంటి వారికి కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు డీలర్ షిప్ లను రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. బియ్యం పంపిణీ చేసే సమయంలో కూడా కార్డుదారులకు సమాచారం కూడ ఇవ్వాలని సూచించారు. ఈయన వెంట ఆర్ఐ లోకేష్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్ ఫలితాలలో శ్రీ చైతన్య కాలేజీ విద్యార్థుల ప్రభంజనం

కడప మేజర్ న్యూస్ జేఈఈ మెయిన్స్ ఫలితాలలో కడప శ్రీ చైతన్య కళాశాలలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అద్భుత ఫలితాలు సాధించారు కడప శ్రీ చైతన్య కళాశాల డీన్ విజయభాస్కర్ రెడ్డి, ఏ ఒ మనోజ్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆల్ ఇండియా అన్ని క్యాటగిరీలలో టీ గౌతమ్ 321 వ ర్యాంకు, ఈ జస్వంతి 458 వ ర్యాంకు, ఎం గురు సూర్య 818 వ ర్యాంకు, బి అన్విత్ 1214వ ర్యాంకు, కే సతీష్ 1968 వ ర్యాంకు, కే శివరాం నాయక్ 6094 వంటి ర్యాంకులతో పాటు 52 మంది విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్ పరీక్ష రాయడానికి అర్హత సాధించా అన్నారు. కళాశాల కీర్తి ప్రతిష్టలు అత్యున్నత స్థాయికి తీసుకెళ్లారని కళాశాల యాజమాన్యం విద్యార్థులను అభినందిం చారు.పోటీ పరీక్షలలో టాప్ ర్యాంకుల సాధన ధ్యేయంగా కృషి చేస్తూ ఆలిండియా పరీక్షల సాధనలో కూడా అత్యుత్తమ ఫలితాలు సాధించడం శ్రీ చైతన్య విద్యా సంస్థ యొక్క



విశిష్ట ప్రణాళిక ఉత్తమ మెటీరియల్స్ అధ్యాపకుల నిరంతర కృషి ప్రోత్సాహం అని శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్లు సుష్మ శ్రీ ,నాగేంద్ర కుమారులు తెలిపారు. ఈ ఘనత సాధించిన విద్యార్థి విద్యార్థులను వారి తల్లిదండ్రులను అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందిని శ్రీ చైతన్య తిరుపతి డివిజన్ ఏజిఎం బివి ప్రసాద్, డీన్ కే ఎల్ జి ప్రసాద్ , విజయ భాస్కర్ రెడ్డి, ప్రవీణ్ , నాగరాజు, అడ్మిన్ ఆఫీసర్ మనోజ్, మల్లికార్జున స్వామి, నాగిరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ శివప్రసాద్ అభినందించారు.



## ఆర్డిఓ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర

బద్వేల్ టౌన్ మేజర్ న్యూస్ శనివారం ఉదయం బద్వేల్ పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మూడో శనివారంలో భాగంగా బద్వేల్ ఆర్డిఓ చంద్రమోహన్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో పాల్గొన్న అందరి చేత ప్రతిజ్ఞను చేయించారు అనంతరం ఎలక్ట్రానిక్ వ్యర్థ పరికరాల సేకరణ కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతగా స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత ఉంచుకోవడం తప్పనిసరిని తెలిపారు ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి హెడ్ మాస్టర్ సుబ్బారెడ్డి డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసులు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో కాలును కోల్పోయిన వైసిపి కార్యకర్త

### పరామర్శించిన ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల మండలం పులివీడు గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి గుంటూరు ఆస్పత్రిలో చికిత్స పొంది ఎడమ కాలును కోల్పోయిన గొడుగు బాదుల్లా(30 సం"లు) ఇంటికి రావడం జరిగింది. బాదుల్లా వైసిపి ప్రభుత్వంలో వాలంటరీగా పనిచేస్తూ అందరితో మంచి పేరు తెచ్చుకోవడం జరిగింది. ఇతనికి ఇద్దరు ఆడపిల్లలు (ఒకరికి రెండు సం"లు, మరో పాపకు నాలుగు నెలలు) ఉన్నారు. గుంటూరు ఆసుపత్రి నుంచి వచ్చిన విషయం తెలుసుకొన్న ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, మాజీ పంచాయతీరాజ్ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున రెడ్డి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ సమన్వయకర్త రమణారెడ్డి, జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రెటరీ రాళ్లపల్లి నర్సింహులు, వెంకటరెడ్డి, మస్తాన్ బాదుల్లా ఇంటికి వెళ్లి పరామర్శిం చారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ చిన్న వయసులోనే కాలు కోల్పోవడం బాధాకరమన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఈ కుటుంబానికి ఆర్థిక సహాయం చేయుటకు కృషి చేస్తామని వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామనిఎమ్మెల్సీ తెలిపారు.

## కొండాపురం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలి : డివైఫ్ఐ

జమ్మలమడుగు మేజర్ న్యూస్: జమ్మలమడుగు నియోజకవర్గం లోని కొండాపురం మండలం కొండాపురం లో వున్న గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ పై అధికారులు చర్యలు తీసుకోవడంలో ఎందుకు తాస్కారం చేస్తున్నారని డివైఫ్ఐ జమ్మలమడుగు పట్టణ అధ్యక్షులు ఎల్లయ్య తెలిపారు.శనివారం నాడు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జమ్మలమడుగు ఆర్డీవో కార్యాలయంలో కార్యాలయ అధికారి నిజాముద్దీన్ కు వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ కొండాపురం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మరియు ఆమె భర్త పై అనేక ఆరోపణలు వస్తున్నాయని పైగా ఇద్దరిపైన కేసు నమోదు కూడా అయ్యిందని తెలిపారు.ఆరోపణలు,కేసులు కలిగిన వ్యక్తిని అక్కడే ప్రిన్సిపాల్ గా కొనసాగించడంలో ఆంతర్యమేమిటి అని ప్రశ్నించారు.ఆరోపణలు,కేసులు నమోదు కాబడిన వాళ్ళు అక్కడే ప్రిన్సిపాల్ గా వుంటే విద్యార్థులలో అభద్రతాభావం కలుగుతుందని అన్నారు.అలాగే విద్యార్థినుల కలిగిన పాఠశాలల్లో ప్రిన్సిపాల్ భర్త క్వార్టర్స్ లో వున్నారని బహిరంగంగా విమర్శలు,ఆరోపణలు వినిపిస్తున్నాయి,కొండాపురం ప్రజలు మాట్లాడుకుంటున్నారు




అన్నారు.కావున ఇటువంటి వ్యక్తిని డిసిఓ ఆ పాఠశాల నుండి బదిలీ కూడా చేయకుండా వున్నారని అన్నారు.తక్షణమే అధికారులు కొండాపురం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నీ భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.కార్యక్రమంలో గోవర్ధన్ పాల్గొన్నారు.



## భోజనం ప్యాకెట్లు పంపిణీ చేసిన తెలుగు కౌన్సిల్ చర్చి

జమ్మలమడుగు మేజర్ న్యూస్ : గుడ్ ఫ్రైడే మరియు ఈస్టర్ పండుగ సందర్భంగా కులమత భేదం లేకుండా హిందువులకు మరియు ముస్లింలకు భోజనాలు అందించారు. అనాథలైన వారికి అన్నం లేని వారికి ఎవరు లేని వారికి సహాయం చేసిన అది దేవునికి పెట్టినట్లు అవుతుందని పరిశుద్ధ గ్రంథం చెబుతుంది. మా సంఘం సభ్యుల కానుకల మొత్తంలో నుంచి కొంత డబ్బు సహాయంతో కొందరికి భోజనం ప్యాకెట్లు ఇచ్చినాము అని తెలియజేశారు.ఈ మేలు మా టిసిసి 1 సభ్యులకు మేలు జరగాలని ఈ కార్యక్రమం చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ పాస్టర్ శ్రీను మరియు సెక్రటరీ బరిగల రాజు డికెన్ దాయాది రవిబాబు, మిడుతూరు ప్రసాదు మరియు సంఘ సభ్యులు అయిన యామవరం యోనేష్, ఇమ్మానియేలు కూడా కొద్దిగా అమౌంటును భోజనాలకు ఇచ్చారని తెలిపారు.

## ఉత్తమ పౌరుడిగా (విద్యార్థిగా) తీర్చిదిద్దే మందిరం శ్రీ సరస్వతీ విద్యా మందిరం



పులివెందుల మేజర్ న్యూస్ శ్రీ సరస్వతీ విద్యామందిరం ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో శనివారం ప్రార్థనకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హిమకుంట్ల గ్రామం మాజీ జెడ్పిటిసి పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాఠశాల గురించి మాట్లాడుతూ మంచి క్రమశిక్షణ ,విలువలతో కూడిన విద్య మరియు ఉత్తమ పౌరుడిగా (విద్యార్థిగా) తీర్చిదిద్దే ఒక మందిరం అదే శ్రీ సరస్వతీ విద్యా మందిరం పాఠశాల అని అన్నారు. అంతేకాకుండా విద్యార్థులందరూ ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలి, ఆ లక్ష్యాన్ని సాధించడానికి ఎటువంటి చెడు మార్గాలు ఎంచుకోకుండ మంచి మార్గం ఎన్నుకోవాలని సూచించారు. మనం సమాజం నుంచి ఎన్నో రకాలుగా సేవలు పొందుతున్నాము,అదే విధంగా సమాజానికి మన వంతుగా సేవ చేయాలి అని అన్నారు. అంతేకాకుండా చేసే వృత్తిలో నిజాయితీగా ఉంటూ సామాజిక బాధ్యత గల పౌరుడిగా ఎదగాలి అని ఆయన అన్నారు. చివరిగా ఆయన పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మాజీ జెడ్పిటిసి పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు మరియు ఆచార్యులు కూడా పాల్గొన్నారు.



## పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలి..!

### -ఎంపీడీవో రామకృష్ణ

దువ్వూరు, మేజర్ న్యూస్: పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన దువ్వూరు గ్రామ పంచాయతీ నందు నిర్వహించిన స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో బాగంగా ఎలక్ట్రానిక్ ఇ- వ్యర్థాలను ఏమి చేయాలి (ఎలక్ట్రానిక్)వ్యర్థాలను సరైన రీతిలో పారవేయక పోవడం వలన భూమి, మానవుల ఆరోగ్యం రెండు కూడా ఏ విధంగా దెబ్బతింటాయో తెలుసుకోవాలని ఆయన సూచించారు.ఎలక్ట్రానిక్ వ్యర్థాలను నిర్వహించడానికి అనుసరిం చవలసిన జాగ్రత్తలు, పర్యావరణం ఆరోగ్యాన్ని ఏ విధంగా కాపాడుకోవాలి అని ఈ(ఎలక్ట్రానిక్) వ్యర్థాలపై అవగాహన కార్యక్రమం ర్యాలీ మానవహారం చేయడం ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో కె. రామ కృష్ణ, దువ్వూరు గ్రామ సర్పంచ్ దండుచెంద్రా యుడు , యు పి ఆర్ డి హరికృష్ణ,పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, డ్వాక్రా స్వయం సహాయక సంఘాలు, పాఠశాల విద్యార్థులు, స్కూల్ టీచర్స్, సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో సమాజానికి ప్రమాదం : ఎంపీడీవో రమణారెడ్డి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ విద్యుత్ మరియు ఎలక్ట్రానిక్ పరికరాల నుండి వచ్చే వ్యర్థాలతో సమాజానికి మరియు ప్రజలకు చాలా ప్రమాదకరమని పోరుమామిళ్ల ఎంపీడీవో తెలిపారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మక చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పోరుమామిళ్ల, రంగసముద్రం పంచాయతీల తోపాటు అన్ని గ్రామాలలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించారు. రంగసముద్రం పంచాయతీలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, మండల ఉపాధ్యక్షులు సిఎం భాషా, రంగసముద్రం పంచాయతీ సర్పంచ్ చిత్త రవి ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు పారిశుద్ధ్య కార్మికులకు తడి పొడి చెత్తలను వేరువేరుగా అందించాలని సూచించారు. వ్యర్థ పదార్థాలను ఎక్కడపడితే అక్కడ వీధుల్లో వేయొద్దని దుకాణదారులకు అవగాహన కల్పించారు.

# కడప జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా వెన్నపూస సులోచనమ్మ



యర్రగుంట్ల మేజర్ న్యూస్ జిల్లా కాంగ్రెస్ కమిటీని ఎ పి పిసిసి అధ్యక్షురాలు వైస్ .యస్ షర్మిల ప్రకటించారు. అందులో జమ్మలమడుగు నియోజకవర్గంలోని యర్ర గుంట్ల పట్టణనికి కు చెందిన వెన్నపూస సులోచ నమ్మను జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధానకార్యదర్శి నియమించారు. ఈ సందర్భముగా సులోచన మ్మ మాట్లాడుతూ తనను జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నియమించడము పట్ల సంతోషం గా ఉందని కాంగ్రెస్ అగ్రనేత లోక్ సభ ప్రతి పక్ష నేత రాహుల్ గాంధీకి పిసిసి అధ్యక్షురాలు వైస్ .యస్ షర్మిలకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయ జ్యోతికి కృతజ్ఞతలు తెలిపారు.



# ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో స్వచ్ఛ- ఆంధ్ర, స్వర్ణ- ఆంధ్ర

పోరుమామిళ్ల మేజర్ న్యూస్. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మ కంగా నెలలో మూడవ శనివారాన్ని "స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణఆంధ్ర" కార్యక్రమన్ని తల పెట్టింది. ఇందులో భాగంగా కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణం లోని ఫారెస్ట్ రేంజ్ కార్యక్రమంలో కడప జిల్లా డీఎఫ్ఓ వినీత్ కుమార్ ఆదేశాల మేరకు పోరుమామిళ్ల ఫారెస్ట్ రేంజ్ అధికారి రఘునాథ రెడ్డి ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వ్యర్థాలను, పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు ,సెక్షన్ అధికారులు బీట్ అధికారులు కరుణాకర్, భారతి, రామాంజి నేయులు, రత్నశుబాసిని,సుజాత, డాగ్ స్క్వాడ్ హాసన్‌భాష ప్రొటెక్షన్ ఫోర్స్ పాల్గొన్నారు.

# పాలక మండలి పెట్టుకొని ధర్నా చేపట్టడం సిగ్గు చేటు

## టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి



– వేంపల్లె, మేజర్ న్యూస్: మేజర్ పంచాయతీలో పాలక మండలి అంతా వైసీపీ నేతలే ఉండి కూడ ధర్నా చేపట్టడం సిగ్గు చేటని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి పేర్కొ న్నారు. శనివారం వేంపల్లె లోని టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లా డుతూ దొడ్డి దారిన వచ్చి మేజర్ పంచాయతీలో వైసీపీ నేతలు పాలక మండలి సభ్యులుగా ఉన్నారని చెప్పారు. వైసీపీ పాలనలో జరిగిన అభివృద్ధి పనులకు సంబంధించిన డబ్బులు ఇవ్వాలని ఒత్తిడి చేయడం తో పంచాయతీ కార్యదర్శి సుబ్బారెడ్డి పంచాయతీ ఆకౌంట్ లో ఉన్న డబ్బులను చెక్ రూపంలో ఇవ్వకుండా నగదు రూపంలో ఇవ్వడం వలన ఇటివల సస్పెండ్ కు గురికావడం జరిగిందని చెప్పారు. ఎలాంటి తప్పు చేయక పోయిన వైసీపీ నిర్వహకం వలనే అన్యాయంగా ఇఓ సస్పెండ్ అయ్యాడని చెప్పారు. సర్పంచ్‌కు చెందిన చెక్ పవర్ కూడ రద్దు అయిందని చెప్పారు. వైసీపీ నేతలు చేపట్టిన ధర్నా చూస్తే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నట్లు ఉందన్నారు. కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నిం చారు. పంచాయతీ అస్తవ్యస్తంగా మారడానికి వైసీపీ నేతలే కారణమని చెప్పారు. మంచి ఇఓను ఇక్కడికి బదిలీ చేస్తే ఆయనను కూడ ఫోన్ చేసి బెదరించిన ఘనత వైసీపీ నేతలదే అన్నారు. వైసీపీ నేతలు చేసిన పనులను కప్పు పుచ్చుకొనేందుకు టిడిపిపై అంభాడాలు వేయడం జరుగు తున్నదని చెప్పారు. ప్రజల చేత ఎన్నిక కాకుండా దొంగదారి రావడంతో పాలనపై అవగాహన లేకుండా పోయిం దని చెప్పారు. వైసీపీ పాలనలో దశ, దిశ లేకుండా పోయిందని చెప్పారు. వైసీపీ పాలనలోనే వేంపల్లెలో తాగునీటి సమస్య, పారిశుధ్య సమస్య తలెత్తిదని చెప్పారు. పంచాయతీలో అవినీతి చేసింది వైసీపీ నేతలే అన్నారు. కలెక్టర్ వేంపల్లెకు మంచి పంచాయతీ కార్య దర్శిని నిన్నటి రోజు గుడ్ ఫ్రైడే సెలవు రోజైనా ఒక మంచి కార్యదర్శిని నియమించినట్లు తెలిసి వైసిపి నాయకులు ధర్నా చేయడం విడ్డూరంగా ఉందని విలేకరుల సమావేశంలో టిడిపి నేతలు మహమ్మద్, వేమ కుమార్, దక్కా రమేష్, శివ ఎడాల జగదీష్ పాల్గొన్నారు.

# ఆహార విజ్ఞాన శాస్త్ర- సాంకేతిక కళాశాలలో "స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం




పులివెందుల మేజర్ న్యూస్ పులివెందులలోని ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలలో "స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా "ఇ- చెక్" అనగా 'ఇ- వ్యర్థాల సేకరణ, వాటిని సురక్షిత పద్ధతులలో రీసైకిల్ చేయటం' అనే అంశం మీద కార్యక్రమం 19 ఏప్రిల్ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారి డాక్టర్. జయమ్మ మాట్లాడుతూ ప్రతినెల మూడవ శనివారం ఈ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కళాశాలలో నిర్వహిస్తున్నామని తెలిపి, ఇ- వ్యర్థాల్లో లెడ్, మెర్క్యూరీ తదితర హానికర రసాయనాలు ఉం టాయి. వీటి వల్ల భూమి, నీరు, గాలి కలుషితమై ప్రజారోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. దీనికి అడ్డుకట్ట వేసే దిశగా ప్రభుత్వం నేడు ఇ-చెక్ అనే అంశం స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు కళాశాల వసతి గృహ పరిసర ప్రాంతాలలో ఉన్న బల్బులు, వైర్లు ఇతర ఎలక్ట్రానిక్ వ్యర్థాల ను తొలగించారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారి డాక్టర్. జయమ్మ, కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఉచిత కోచింగ్ నందు పాలీసెట్ నమూనా పరీక్షలు

పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ పులివెందుల పట్టణం లోని రవణప్ప సత్రం పాఠశాలలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో మాక్ పాలీసెట్ (నమూ నా పరీక్షలు) ప్రారంభం చేశారు. ఈ నెల 25న ఏపీ ఆర్ జేసీ, 30న పాలీసెట్ ప్రవేశాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రవేశాల కు ప్రణాళిక ప్రకారం ఉచిత కోచింగ్ నందు శనివారం మాక్ పాలీ సెట్ పరీక్షలు మొదలు పెట్టారు. ఈ పరీక్షలకు గ్రామీణ, పట్టణ ప్రాం తాల నుండి 170మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉచిత విద్య ఉపాధ్యాయ బృందంలోని సీనియర్ విశ్రాంత అధ్యాప కులు రామసుబ్బారెడ్డి,స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ విద్యార్థులలో పోటీ పరీక్షలలో ఉత్సాహం, అవగా హనా నింపేందు కోసం ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం చే పలు రకాల నమూనా ప్రశ్న పత్రాలు తయారు చేసి ఈ నెల 28 వరకు



ప్రతిరోజూ నమూనా పరీక్షలు నిర్వహించి అత్యధిక ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుంది కావున విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.



# జిల్లా ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తా

ప్రొద్దుటూరు మేజర్ న్యూస్: ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తానని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీవాణి తెలిపారు. శనివారం ఆమె ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రి ని అన్ని విధాల అభివృద్ధి చేసి, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది సహకారంతో మెరుగైన వైద్య సేవలు అందిస్తామని వివరించారు.

# సభా సమావేశానికి హాజరైన సర్పంచులు. అభ్యుదయ రైతులు

పెండ్లిమర్రి,, మేజర్ న్యూస్.ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ కార్యక్రమాలు ప్రతి గ్రామాన్ని చేరుకోవాలి అనే సదుద్దేశంతో శుక్రవారం నాడు సచివాలయం భవనం పెండ్లిమర్రి మండలంలోని గ్రామ సర్పంచులు,, అభ్యుదయ రైతులకు అవగాహన,, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.... ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్ గంగిరెడ్డి చెర్లోపల్లి సర్పంచ్ వారు మాట్లాడుతూ,,, ఈ కార్యక్రమం ద్వారా వ్యవసాయ విస్తరణ కార్యక్రమాలు గ్రామస్థాయిలో చేరవేయడానికి ఒక మంచి వేదిక అని తెలియజేశారు అంతేకాకుండా కార్యక్రమంలో ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని వివిధ విస్తరణ మరియు పరిశోధన స్థానాలు ఉనికి వాటి యొక్క ముఖ్య ఉద్దేశం గ్రామ స్థాయిలో తెలియజేయడానికి మంచి వేదికగా పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా సమన్వయకర్త డాక్టర్ అంకయ్య కుమార్ మాట్లాడుతూ,, రాష్ట్రంలోని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వ విద్యా లయం రైతు సోదరులకు అందిస్తున్న విస్తరణ సేవల గురించి తెలియజేశారు. ఏరువాక కేంద్రం ముఖ్య ఉద్దేశా లు,, రైతులకు అందిస్తున్న విస్తరణ సేవలు గురించి వివరించారు. జిల్లాలోని వివిధ వాతావరణ పరిస్థితులు మరియు పంటల సరలీ గురించి తెలియజేస్తూ , ప్రస్తుతం వేసవి మాసంలో మట్టి నమూనాలు తీయు పద్ధతి గురించి మరియు మట్టి నమూనాల ఫలితాల ద్వారా సమగ్ర ఎరువుల యాజమాన్యం విషయంలో సాగు ఖర్చు తగ్గించుకొని అధిక దిగుబడును సాధించవచ్చుఅని తెలియజేశారు. వ్యవసాయ విస్తరణ కార్యక్రమాలు గ్రామస్థాయిలో బలోపేతం చేయడానికి ప్రతి గ్రామ సర్పంచ్ కి ఒక వ్యవసాయ పంచాంగం మరియు వ్యవసాయం అనే మాస పత్రికను ఉచితంగా అందజేశారు. కె.వి.కె కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ ఏ వీరయ్య గారు మాట్లాడుతూ సమీకృత వ్యవసాయం ఆవశ్యకత గురించి తెలియజేస్తూ వేసవి ప్రత్తిలో వడలు తెగులు యాజమాన్యం గులాబి రంగు పురుగు యొక్క యాజమాన్యం



గురించి తెలియజేశారు. ఉద్యాన వన శాస్త్రవేత్త మానస మాట్లాడుతూ ప్రస్తుతం పెండ్లి మర్రి మండలంలో పూల సాగు విస్తారంగా ఉండడంతో వివిధ రకాల పూల సాగు కు అనుకూలమైన నెలలు మరియు నేల ద్వారా సంక్రమించి వివిధ రకాల తెగుళ్ల యాజమాన్యం గురించి మరియు జీవన ఎరువుల అందుబాటు మరియు వాటి వాడకం గురించి ప్రొజెక్టర్ ద్వారా సమాధానాలు తెలియజేశారు. చీని ,నిమ్మ మరియు, మామిడి పంటల్లో పూత పిందె రాలకుండా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తెలియజేశారు మండల వ్యవసాయ అధికారి ఓబులేసు మాట్లాడుతూ మండల స్థాయిలో వివిధ రకాల పథకాలు రాయితీల వివరాలు వ్యవసాయంలో యంత్రాల అవసరం అలాగే వివిధ యంత్రాల అందుబాటు గురించి రైతులకు తెలియజేశారు. ఎం. గంగిరెడ్డి అభ్యుదయ రైతు చెర్లోపల్లి మాట్లాడుతూ ప్రస్తుతం ప్రకృతి వ్యవసాయమే రైతుకు ప్రత్యామ్నాయమని తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయ వ్యవసాయంలో పండించిన కూరగాయలు ప్రతి బుధవారం పెల్లి మర్రి సంతలో అందు బాటులో ఉంచుతున్నట్లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పెండ్లిమర్రి గ్రామ సర్పంచ్లు మరియు అభివృద్ధి పాల్గొన్నారు.

# ఆరోగ్యంగా జీవించాలంటే స్వచ్ఛ కడప గా తీర్చిదిద్దాలి

## కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి



కడప రూరల్ మేజర్ న్యూస్: వ్యాధులు దరిచేరకుండా, ఆరోగ్యంగా జీవించాలంటే స్వచ్ఛ కడపగా తీర్చిదిద్దాలని ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే మాధవి పేర్కొన్నారు. నగరంలోని 29వ డివిజన్లో శనివారం మన కడప-స్వచ్ఛ కడప కార్యక్రమాన్ని మునిసిపల్ అధికారులతో కలిసి శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి, రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రతి డివిజన్ పరిశుభ్రంగా ఉండాలని, కాలువల్లో చెత్తచెదారాలు తొలగక, మురుగు దుర్గంధం, దోమల వల్ల వ్యాపించే రోగాల నియంత్రణకు మన కడప స్వచ్ఛ కడప కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మునిసి పల్, శానిటేషన్ అధికారులు, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# లింగాలలో హైస్కూలు విద్యార్థులచే స్వచ్ఛ- ఆంధ్ర, అవగాహన ర్యాలీ




లింగాల మేజర్ న్యూస్ ప్రతినెలా మూడోశనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర,స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని అధికారులు, ప్రజలభాగస్వామ్యంతో విజయవంతం చేయాలని, లింగాల ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి రామకృష్ణయ్య పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన స్వర్ణాంధ్ర, స్వచ్ఛ - ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా లింగాల మండలకేంద్రంలోని ఎగువలింగాల జిల్లాపరిషత్ హైస్కూలు నుండి మండలస్థాయి అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామంలో ర్యాలీ, మానవహారం నిర్వహించి, పచ్చదనం పరిశుభ్రత, క్లీన్లినెస్ డ్రైవ్ యొక్క ప్రాధాన్యతను వివరించడం జరిగింది. స్వచ్చాంధ్రలో భాగంగా ఈనెలలో ఎలక్ట్రానిక్ వ్యర్థాల పరిశుభ్రత అనే ఇతివృత్తంతో చేపట్టిన ఈకార్యక్రమంలో ప్రభుత్వకార్యాలయాల్లో, పాఠశాలల్లో, ఇళ్లలో ఉపయోగంలో లేని ఎలక్ట్రానిక్ వ్యర్థాలను జాగ్రత్తగా తొలగించాలని, పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టడం, మనచుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగాఉంచి, దోమలు పెరగకుండా చూడడం, మొక్కల పెంపకాన్ని విస్తృతంగా చేపట్టి, పర్యావరణ పరిరక్షణకు కృషిచేయడం ద్వారా మన ఇంటినే కాకుండా,మొత్తం గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచినప్పుడే స్వచ్చాంధ్ర స్వప్నం సాకారం అవుతుందని, టెక్నాలజీ విస్తృతంగా పెరిగి పోతున్న ఈ తరుణంలో ఎలక్ట్రానిక్ వ్యర్థాలవల్ల సమీప భవిష్యత్తులో రేడియేషన్ పెరిగే ప్రమాదం ఉందని, స్వచ్ఛ-ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రజలు ఈఅంశంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో లింగాల ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లోకేశ్వరరావు, ఈవోఆర్డి ఫ్లోరెన్స్ ఫెబి, మండల విద్యాశాఖ అధికారి రామకృష్ణయ్య, లింగాల హైస్కూల్ ఇన్చార్జి హెడ్మాస్టర్ రమేష్ రెడ్డి, దివ్యాంగుల విద్యాసహాయకులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, ఉపాధిహామీ ఏపీవో గంగ రాజు, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, మండలకార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



# స్వర్ణాంధ్ర స్వచ్ఛ- ఆంధ్ర, అవగాహన ర్యాలీ

చాపాడు మేజర్ న్యూస్ :స్వర్ణంధ్రా స్వచ్ఛ-ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం చాపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ లో ఎంపీడీఓ ఆధ్వర్యంలో పిల్లలతో ప్రతిజ్ఞ చేయించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర, స్వచ్ఛ-ఆంధ్ర కార్యక్రమాన్ని అధికా రులు, ప్రజలభాగస్వామ్యంతో విజయవంతం చేయాలని ఎంపీడీఓ పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా చాపాడు మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ హైస్కూలు నుండి మండలస్థాయి అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామంలో ర్యాలీ, మానవహారం నిర్వహించి, పచ్చ దనం పరిశుభ్రత, క్లీన్లినెస్ డ్రైవ్ ప్రాధాన్యతను గురించి వివరించడం జరిగింది. స్వచ్చాంధ్రలో భాగంగా ఈనెలలో ఎలక్ట్రానిక్ వ్యర్థాల పరిశుభ్రత అనే ఇతివృత్తంతో చేపట్టిన కార్యక్రమంలో ప్రభుత్వకార్యాలయాల్లో, పాఠశాలల్లో, ఇళ్లలో ఉపయోగంలో లేని ఎలక్ట్రానిక్ వ్యర్థాలను జాగ్రత్తగా తొలగించాలని, పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టడం, మనచుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగాఉంచి, దోమలుపెరగకుండా చూడడం, పర్యావరణ పరిరక్షణకు టెక్నాలజీ విస్తృతంగా పెరిగిపోతున్న తరుణంలో ఎలక్ట్రానిక్ వ్యర్థాలవల్ల సమీప భవిష్యత్తులో రేడి యేషన్ పెరిగే ప్రమాదం ఉందని కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ఈవో ఆర్డి రాధకృష్ణవేణి, ఎంఇఓశంకర్, హైస్కూల్ హెడ్మాస్టర్, మండలకార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత కుట్టు శిక్షణతో మహిళలకు స్వయం ఉపాధి

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి




ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ఉచిత కుట్టు శిక్షణతో మహిళలకు స్వయం ఉపాధి లభిస్తుందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి తెలిపారు. శనివారం ఆయన ఆంధ్రప్రదేశ్ వెనుక బడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ లిమిటెడ్ వారి సహకారంతో స్థానిక ఆర్ట్స్ కాలేజ్ రోడ్డు నందు మరియు అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ ఆవరణంలో గల స్త్రీ శక్తి భవన్ నందు ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ఉపాధికి మంచి అవకాశం అని ఇటువంటి మంచి అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మహిళ ఆర్థికంగా బలోపేతం అయితే ఆ కుటుంబం కూడా వేగంగా ఆర్థికాభివృద్ధి సాధిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ముక్తియార్, జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బద్వేలు శ్రీనివాసుల రెడ్డి, తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు పోసా వరలక్ష్మి, గాజుల శివ జ్యోతి, వంగనూరు మురళీధర్ రెడ్డి, కమాల్ బాషా, మాజీ కౌన్సిలర్లు వద్ది బాలుడు, తలారి పుల్లయ్య, టీఎన్టీయుసి జిల్లా అధ్యక్షులు చింతకుంట కుతుబుద్దీన్, పోసా భాస్కర్, ప్రతాప్, మహిళలు పాల్గొన్నారు.

# పరోపకారానికి నిదర్శనం ఏసు క్రీస్తు జీవితం

## ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: పరోపకారానికి నిదర్శనం ఏసుక్రీస్తు జీవితమని ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి తెలిపారు. శనివారం "రన్ ఫర్ జీసస్ వినూత్న సువార్త సువార్త సమైఖ్య ర్యాలీని ఎమ్మెల్యే ప్రారంభించారు. క్రిస్టియన్ ఫోరమ్ ఆధ్వర్యంలో రామేశ్వరం మోరీ దగ్గర నుండి రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏసుక్రీస్తు ప్రజలందరి కోసం శిలువ ఎక్కారని వివ రించారు. కావున ఏసుక్రీస్తు పరోపకార గుణం ఆదర్శనీయంగా తీసు కుని ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తలారి పుల్లయ్య, బోనం గురివిరెడ్డి, తలారి , బాలయ్య,తలారి ప్రవీణ్, ధనరాజ్, పాస్టర్లు, కె.సి. కెనాల్ డిస్ట్రిబ్యూటరి వైస్ చైర్మన్ ద్వార్శల గురివి రెడ్డి, మార్తల గురివి రెడ్డి, వద్దిరెడ్డి రామ మునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వ్యర్థాలను సరైన రీతిలో పారవేయకపోవడం వలన నష్టాలు

## పులివెందుల కమిషనర్ రాముడు

పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో పరిసరాల పరిశుభ్రంగా ఉంచు కోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కమిషనర్ రాముడు అన్నారు. శనివారం పులివెందుల పట్టణంలోని పూల అంగళ్ళ సర్కిల్ వద్ద నిర్వహించిన స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో బాగంగా వ్యర్థాలను ఏమి చేయాలి, వ్యర్థాలను సరైన రీతిలో పారవేయకపోవడం వలన కలిగే నష్టాల గురించి వివరించారు. భూమి, మానవుల ఆరోగ్యం రెండు కూడా ఏ విధంగా దెబ్బతింటాయో తెలుసుకోవాలని ఆయన సూచించారు.ఎలక్ట్రానిక్ వ్యర్థాలను నిర్వహించడానికి అనుసరించవలసిన జాగ్రత్తలు, పర్యావరణం ఆరోగ్యాన్ని ఏ విధంగా కాపాడుకోవాలి , వ్యర్థాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా పూలంగల సర్కిల్ వద్ద మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్, కౌన్సిలర్లు కోడి రమణ, లక్ష్మీ భార్గవి, తుంగభద్ర ప్రాజెక్ట్ హైలైవెల్ కెనాల్ చైర్మన్ మా రెడ్డి జోగి రెడ్డి,పట్టణ అధ్యక్షుడు అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లె వెంకటరామిరెడ్డి, నాయకులు, కౌన్సిలర్లు, అధికారులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అక్కడి నుండి ర్యాలీని పాత బస్టాండ్ వరకు కొనసాగించేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదం జరిగితే మంటలు ఆర్పే ప్రయత్నం చేయాలి



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ఎక్కడైనా అగ్ని ప్రమాదం జరిగితే మంటలు ఆర్పే ప్రయత్నం చేయాలని అగ్నిమాపక అధికారి రఘునాథ్ తెలిపారు. శనివారం ఆరవ రోజు అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా స్థానిక హారిక హాస్పిటల్ నందు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది కి, ప్రజలకు ఏ,బి, సి, డి క్లాస్ అగ్ని ప్రమాదాల గురించి తెలిపి, వాటర్ టైప్ ఎక్సిటింగ్ మిషన్, ఫోం టైప్ ఎక్సిటింగ్ మిషన్, డ్రై కెమికల్ పౌడర్ ఎక్సిటింగ్ మిషన్, కార్బన్ డైయాక్సైడ్ ఎక్సిటింగ్ మిషన్ పనిచేసే విధానాన్ని ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. అనంతరం ఫైర్ ఆఫీసర్ రఘునాథ్ మాట్లాడుతూ ఏదైనా అగ్నిప్రమాదం జరిగితే బయటికి వెళ్లడమే కాకుండా, మంటలు ఆర్పే యత్నం చేయాలని, ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు. అగ్నిప్రమాద సమయంలో తాపల ద్వారానే దిగాలని, లిఫ్ట్ వాడ రాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

# అసమర్థత పాలనతో చెల్లించని జీతాలు

## గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద వైఎస్ఆర్సిపి నాయకులు నిరసన

## అధ్వానంగా తయారైన డ్రైనేజీ పారిశుద్ధ్య వ్యవస్థలు

**వేంపల్లె, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వ అసమర్థత పాలనతో గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు జీతాలు చెల్లించలేదని వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు చంద్ర ఓబుల్ రెడ్డి, ఉపాధ్యక్షులు మునీర్, రవిశంకర్ గౌడ్ లు పేర్కొన్నారు. శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద వైఎస్ఆర్సిపి నాయకులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జూనియర్ అసిస్టెంట్ హరి కృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు నెలలుగా పారిశుద్ధ కార్మికులకు కూటమి ప్రభుత్వం జీతాలు చెల్లించకపోవడంతో డ్రైనేజీ, పారిశుద్ధ వ్యవస్థలు అస్తవ్యస్తంగా తయారయ్యారన్నారు. ఇక్కడ పనిచేస్తున్న ఈవో వెంకటసుబ్బారెడ్డి, ఇద్దరు సిబ్బందిని గత రెండు నెలల క్రితం సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. అప్పటినుండి గ్రామ సచివాలయ ఉద్యోగులకు, పారిశుధ్య కార్మికులకు జీతాలు చెల్లించడం లేదన్నారు. జీతాలు చెల్లించకపోవడంతో పారిశుద్ధ సిబ్బంది పట్టించుకోవడంలేదని అన్నారు. జిల్లాలోని మేజర్ పంచాయతీ అయినా వేంపల్లి లో ఇప్పటివరకు ఈవోను నియమించకుండా గ్రామపంచాయతీని భ్రష్టు పట్టించారని తెలిపారు. ఎక్కడ చూసినా చెత్తాచెదారాలతో నిండి ఉన్నాయన్నారు. శుక్రవారం సాయంత్రం కురిసిన చిన్నపాటి వర్షానికి డ్రైనేజీలో చెత్తాచెదారాలు పెరిగిపోయి రోడ్లపై మురుగునీరుపారుతోందని చెప్పారు. ఇంత జరుగుతున్నా ఇన్చార్జిగా ఉన్న డీఎల్పిఓ రమాదేవి, ఉన్నతాధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. తక్షణమే అధికారులు స్పందించి కొత్త ఈవోను నియమించి, పారిశుద్ధ కార్మికులకు వెంటనే



జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.వైయస్ఆర్సీపీ ప్రభుత్వంలో వేంపల్లి మండలంలో రూ600 కోట్ల రూపాయల నిధులు ఇచ్చి అభివృద్ధి జరిగిందని తెలిపారు. అయితే ఒకటి రెండు నిర్మాణ పనులు ఆగిపోయాయని దీంతో మొత్తం వైఎస్ఆర్సిపి వల్ల నిర్మాణ పనులు కుంటుపడ్డాయని కూటమి నేతలు గొప్పలు చెప్పుకోవడం తప్ప చేసిందేమీ లేదన్నారు. రైతు బజార్, ఆర్టీసీ బస్టాండ్, పాపాగ్ని నదిలో హై లెవెల్ వంతెనలు వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలోనే 90% పూర్తయ్యాయని ఆ తర్వాత ఎన్నికల రావడంతో వాటి నిర్మాణ పనులు ఆగిపోయాయన్నారు. కూటమి నేతలు 10 శాతం పూర్తి పనులు చేసినా కూడా ప్రారంభానికి నోచుకునే పరిస్థితి లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, వైయస్సార్సిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వక్స్ సవరణ బిల్లుకు మద్దతిచ్చి టిడిపి పెద్ద తప్పు చేసింది

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** కడప కాంగ్రెస్ పార్టీ సిటీ ప్రెసిడెంట్ అఫ్జల్ ఖాన్ అన్న ఆదేశాల మేరకు ఈరోజు కడప నగర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులైన హమీద్ ఆధ్వర్యంలో సిటీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగినది. అనంతరం నగర పార్టీ ఉపాధ్యక్షుడు హమీద్ మీడియాతో మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి గత 5 సంవత్సరాలులు బిజెపి తో కుమ్మక్కై కబ్జాలు భూదందాలు ముస్లిం మత గురువులపైనా కేసులు పెట్టి వారి పైన దాడులు చేసి మరెన్నో అరాచకాలు చేశారు. అవన్నీ కప్పి పుచ్చుకోవడానికి కాంగ్రెస్ టిడిపి రెండు కుమ్మక్కైనరాని లేని పోనీ, ఆధారాలు లేని ఆరోపణలు చేస్తూ ప్రజల దృష్టి మళ్లించడానికి కాంగ్రెస్స్ మీద ఆభండాలు వేస్తున్నారు. ఏ వైయస్సార్సిపి నాయకుని దగ్గర ఆధారాలు ఉంటే నిరూపించండి మీకు మేము సవాలు విసురుతున్నాము. వైఎస్ ఆర్సిపి నాయకులు రాజ్యాంగం, సెక్షన్లు, ఆర్టికల్స్ గురించి మాట్లాడుతున్నారు. మీరు అధికారంలో ఉన్నపుడు రాజ్యగం, సెక్షన్లు, ఆర్టికల్స్ గుర్తు రాలేదా? ముస్లింస్ గుర్తు రాలేదా? బిజెపి1 కేంద్రంలో పరిపాలిస్తే, ఆంధ్రాలో బిజెపి2గా పరిపాలన కొనసాగించారు మీరు. బిజెపి ముస్లిం మైనారిటీలకు వ్యతిరేకంగా నల్ల చట్టాలు (సిఏఎన్ఆర్సిఎన్పిఆర్) మరియు ట్రిపుల్ తలాక్ బిల్లుకుకు మీరు మద్దతు ఇచ్చి బిజెపి మెప్పు కోసం ముస్లిం మైనారిటీలకు ద్రోహం చేశారు. మీరు కూడా కాంగ్రెస్ నాయకుల గురించి మాట్లాడుతారు. ఆర్టికల్ 370 రద్దుకు మరియు రైతులకు వ్యతిరేకంగా బిజెపి తెచ్చిన బిల్లులకు మీరు బిజెపి కు మద్దతుగా ఓటు వేసినపుడు రాజ్యాంగం గుర్తుకు రాలేదా. రైతులకు వెన్నుపోటు పొడిచారు. మళ్ళీ మీరు రైతు శ్రామిక పార్టీ అని డబ్బీలు కొట్టుకుంటున్నారు. బిజెపి బలపరిచిన రాష్ట్రపతి అభ్యర్థికి కూడా మీరు మద్దతు ఇచ్చి ఓట్లు వేశారు. స్వయంగా కడప మాజీ ఎమ్మెల్యే అంజాద్ బాష కూడా స్వయంగా బిజెపి అభ్యర్థికి ఓటు వేశారు. మీరు కూడా కాంగ్రెస్ గురించి మాట్లాడుతారు. రఖిబ్ షా వలీ దర్గాహ్ మరియు యఖుబ్ సాబ్ మస్జిద్ వద్ద చేసిన ఆగడాలు, షాహ్మరియా మస్జిద్ మరియు లా కాలేజ్ దగ్గర ఉన్న రెండు బ్రిడ్జిలకు సంబంధించి మీరు చేసిన నిర్లక్ష్యం చేసిన విషయం రవీంద్ర నగర మరియు కడప ప్రజలు ఇంకా మర్చిపోలేదు. బిజెపి మరియు మీరు తెచ్చిన నల్ల చట్టలకు



వ్యతిరేకంగా కడప లో ముస్లిములు జేఏసీ గా ఏర్పడి షాహీన్ బాగ్ ఏర్పాటు చేసి నల్ల చట్టలకు వ్యతిరేకంగా పోరాడుతున్నపుడు ఆ షాహిన్ బాగ్ లో ఉన్న ముస్లిం మైనారిటీ మహిళల గురించి నీచంగా, హీనంగా మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాష కుటుంబ సభ్యులు మాట్లాడినపుడు మీకు ముస్లింలు గుర్తుకు రాలేదా? అప్పుడు మాట్లాడని మీరు ఇప్పుడు ముస్లిముల మెప్పు కోసం వారి ఓట్ల కోసం ఇప్పుడు మీరు కూడా మాట్లాడుతున్నారా వై ఎస్ ఆర్ సిపి – బిజెపి అనే దానికి సాక్ష్యం బిజెపి ముస్లింలకు వ్యతిరేకంగా తెచ్చిన ప్రతి చట్టాని మీరు మద్దతు ఇచ్చారు. ఇస్తున్నారు. ఇప్పుడు కడపలో వై ఎస్ ఆర్ సి పి నాయకులని ఎవరో బి జె పి నాయకులు ఎవరో అర్థం కావడం లేదు. బి జె పితెచ్చిన వక్స్ సవరణ బిల్లుకు మద్దతు ఇచ్చి టిడిపి పెద్ద తప్పు చేసింది. కచ్చితంగా కూటమి ప్రభుత్వానికి కడపలో మరియు ఆంధ్ర ప్రదేశ్ లో రాబోవు కాలంలో బుద్ధి చెబుతారు. చెబుతాము కూడా. వైయస్సార్సిపి. నాయకులు ముసుగులో గుద్దులాట అంటూ కడప మరియు ఆంధ్ర ప్రదేశ్ ప్రజలను మోసం చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ వైయస్సార్సిపిలాగా బీ2 పార్టీ కాదు. ఇది జాతీయా పార్టీ. కాంగ్రెస్ పార్టీ అంటే సెక్యులర్ పార్టీ.ఇప్పుడు కార్పొరేషన్ ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి ప్రస్తుతమున్న వైయస్సార్ సిపి కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లుగా మారుతారని భయంతో ఫ్రాశేషన్లో ఏదేదో మాట్లాడుతున్నారు. కడప ఎమ్మెల్యేఎలక్షంలో బీ2 పార్టీకి అంటే వై ఎస్ ఆర్సిపికి బాగానే బుద్ధి చెప్పారు. రాబోవు కార్పొరేషన్ ఎలక్షన్స్ లో కూడా బాగా బుద్ధి చెబుతారు. ఈ సారి కాంగ్రెస్ పార్టీ కడప కార్పొరేషన్ ఎలక్షన్స్ లో వైఎస్ షర్మిలా రెడ్డి మరియు అఫ్జల్ ఖాన్ అన్న ఆధ్వర్యంలో విజయ కేతనం ఎగరవేస్తామన్నారు.

# చెన్నూరు పోలీస్ స్టేషన్‌లో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర

**చెన్నూరు మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు శనివారం చెన్నూరు పోలీస్ స్టేషన్ యొక్క ప్రాంగణంలో చెన్నూరు ఇన్స్పెక్టర్ ఎం. కృష్ణారెడ్డి తన సిబ్బంది తోటి కలిసి చేప ట్టారు. కార్యాలయ ప్రాంగణంలోని పరిసరాలను పరిశుభ్రం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యంగా జీవించడంతో పాటు దైనందిన విధులు మరింత చురుగ్గా నిర్వహించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం చెన్నూరు పట్టణంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం మానవహర ర్యాలీ కార్యక్రమంలో పాల్గొని పలువురికి స్వర్ణాంధ్ర స్వచంద్ర కార్యక్రమం యొక్క ఉపయోగాల పై అవగాహన కల్పించడంతోపాటు ప్రాముఖ్యతను వివరించారు,ఈ కార్యక్రమంలో చెన్నూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# చెయ్యాలి చెల్లి పెళ్లి మళ్ళీ మళ్ళీ అన్నట్లుంది ప్రధాన మంత్రి మోడీ వైఖరి

## డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: మే నెల2వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ రాజధాని అమరావతికి శంఖు స్థాపన కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రావడం హర్షనీయమైనప్పటికీ చెయ్యాలి చెల్లి పెళ్లి మళ్ళీ మళ్ళీ అన్నట్లుంది అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి ఎద్దేవా చేశారు. ఇప్పటికే ఒక సారి శంఖు స్థాపన చేశారు.2015 అక్టోబర్22 న విజయదశమి నాడు అమరావతి ప్రాంతం లోని ఉద్దండ రాయునిపాలెం వద్ద ప్రజల సమక్షాన పార్లమెంటు మట్టి, యమునా నది నీటిని తెచ్చి నరేంద్ర మోడీ ప్రధాన మంత్రి హోదాలో శంఖు స్థాపన చేశారు. మళ్ళీ మే 2 న అదే పనికి శంఖు స్థాపన చేయబోతున్నారు. శంకుస్థాపన చేసి 10 సంవత్సరాలు అయినా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా వుండిపోయాయి. నిధుల కొరత కారణం విభజన చట్టం సెక్షన్ 94 ప్రకారం ఆంధ్ర ప్రదేశ్ రాజధాని నిర్మాణానికి అవసరమైన నిధులు గ్రాంట్ రూపం లో కేంద్రం రాష్ట్రానికి ఇవ్వాలి. 10 సంవత్సరాలలో కంటి తుడుపుగా కేవలం రు 2500 కోట్లు మాత్రమే ఇచ్చింది. ఇవ్వాల్సింది కొండంత, ఇచ్చింది గోరంత. దీనికి తోడు రాష్ట్రానికి సంజీవిని లాంటి ప్రత్యేక హోదా,రాయలసీమ,ఉత్తరాంధ్రకు బుందేల్ ఖండ్ తరహా ప్రత్యేక ప్యాకేజీ,కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యం లో ఉక్కు కర్మాగారం,దుగరాజ పట్నం ఓడ రేవు తదితర అంశాలన్నీ అపరిష్కృతంగా ఉన్నాయి.

మే 2 న శంఖు స్థాపన సందర్భంగా పైన పేర్కొన్న అంశాలపై ప్రధాన మంత్రి ప్రకటన చేయాలని, రాజధాని నిర్మాణానికి అవసరమైన నిధులు గ్రాంట్ రూపం లో కేంద్రం రాష్ట్రానికి ఇవ్వాలి అని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.

**భగవద్గీతకు అంతర్జాతీయ గుర్తింపు లభించడం హర్షణీయం**

శ్రీమద్ భగవద్గీతకు,భరత ముని రచించిన నాట్య శాస్త్రానికి ఐక్య రాజ్య సమితికి చెందిన యునెస్కో మెమరీ ఆఫ్ ది వరల్డ్ రిజిస్టర్ లో చోటు దక్కడం హర్షణీయం.మన ఘనమైన సంస్కృతి, జ్ఞాన సంపదకు లభించిన అంతర్జాతీయ గుర్తింపు. భారతీయులందరికీ గర్వ కాం ణం. ఒక సామాన్య బాలుడైన మోహన్ దాస్ కరంచంద్ గాంధీని మహాత్ముని చేసింది భగవద్గీత. అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామాను ప్రభావితం చేసిన గ్రంథం భగవద్గీత అని తులసి రెడ్డి కొనియాడారు.

# రోడ్డు భద్రతపై పోలీసులు విస్తృతంగా అవగాహన



**కడప క్రైమ్ – మేజర్‌న్యూస్ :** రోడ్డు భద్రతపై వాహనదారులు, ప్రజలు, విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని పోలీసు అధికారులు సూచించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా కడప జిల్లాలో రోడ్డు భద్రత పై కర్నూలు రేంజ్ డీఐజీ డా. కోయ ప్రవీణ్ ఆదేశాల మేరకు, జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్ సూచనలతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ల పరిధిలోని విద్యార్థినీ, విద్యార్థులకు, యువతకు, ఆటో, టాక్సీ, లారీ డ్రైవర్లకు, ద్విచక్ర వాహన దారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ హెల్మెట్‌లేకుండా ప్రయాణించడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుం డా వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం, సీటు బెల్టు ఉపయోగించకపోవడం, మొబైల్ ఫోన్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయన్నారు. పిల్లలపై చాలా గురుతర బాధ్యతలు ఉన్నాయని, వారి తల్లిదండ్రులు, అన్నదమ్ములతో సుఖసంతోషాలతో ఉండాలంటే వారి పెద్దలకు రోడ్డు భద్రతపై చెప్పాల్సిన అవసరం ఉందని అవగాహన కల్పించారు. విద్యార్థులు రోడ్ క్రాస్ చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

**మైనర్ లకు వాహనం ఇవ్వద్దు..**

వాహనం నడిపేటప్పుడు వాహనానికి సంబంధించిన ఇన్సూరెన్స్ పత్రాలు, లైసెన్స్ లను చోదకులు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని అన్నారు. పౌరులందరూ రోడ్డు భద్రతా నియమాలకు కట్టుబడినప్పుడే ప్రమాదాలు అరికట్టవచ్చన్నారు. ఆటో, టాక్సీ డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని, యూనిఫామ్ ధరించాలని, క్రమశిక్షణతో వాహనం నడపాలన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లకూడదని తెలిపారు. పరిమితికి మించిన వేగంతో వాహనాలు నడపడం వల్లనే రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయన్నా రు. డ్రైవింగ్ చేసేటప్పుడు మానసిక, శారీరక ఏకాగ్రత ఎంతో అవసర మన్నారు. ఇతర ఆలోచనలతో, అతి వేగంతో వాహనాలు నడపరాదని సూచించారు.

## గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు జూనియర్ అసిస్టెంట్ క్యాడర్ కల్పించాలి

### గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.డి.జాని పాషా

కడప సిటీ, మేజర్‌న్యూస్ : కడప నగరంలోని ఎ.పి.యన్.జి.జి.ఓస్ అసోసియేషన్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు యస్.కె.హీరామియా ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన కడప జిల్లా గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.డి.జాని పాషా మాట్లాడుతూ,ఎ.పి.యన్.జి.జి.ఓస్ అసోసియేషన్ మరియు ఎ.పి.జె.ఎ.సి సారథ్యంలో గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగ సమస్యలు సాధించుకుంటామని తెలిపారు. గ్రాడ్యుయేషన్ విద్యార్హతతో ఉద్యోగాలు సాధించిన గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు ఇప్పటి వరకు రికార్డ్ అసిస్టెంట్ క్యాడర్ మరియు అంతకంటే తక్కువ క్యాడర్ తో పేస్కేల్ అమలు అవుతుందని,దీనిని జూనియర్ అసిస్టెంట్ క్యాడర్ కు మార్పు చేసి ఈ పేస్కేల్ అమలు చేయడం ద్వారా సచివాలయ ఉద్యోగులకు సరైన గౌరవం దక్కుతుందని,ఆర్థికంగా కూడా న్యాయం జరుగుతుందని ప్రభుత్వం సహృదయంతో స్పందించి ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. అలాగే,విధుల్లో చేరిన తేదీ నుండి రెండు సంవత్సరాల తొమ్మిది మాసాల ప్రొబేషన్ కాలానికి సచివాలయ ఉద్యోగులకు నోష్నల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న విజన్ ఆంధ్రప్రదేశ్ 2047 సాకారంలో సచివాలయ ఉద్యోగుల సేవలు అత్యంత కీలకమని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న సచివాలయ ఉద్యోగులు క్షేత్ర స్థాయిలో ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు అధికారులు మరియు ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్ళాలని కోరుతూ వినతిపత్రాలు అందించారు.అందులో ప్రధానంగా సచివాలయ ఉద్యోగులను సర్వేల నుండి విముక్తి కల్పించాలని,ఆదివారాలు,పండుగ రోజుల్లో సెలవులు లేకుండా పనులు చేయిస్తున్న తీరు బాధాకరమని,ఇటువంటి పరిస్థితి వలన ఉద్యోగులకు కుటుంబ జీవితం దూరం అవుతుందని,మానసిక ప్రశాంతత లేకపోవడంతో పాటు,తీవ్ర వత్తిడి వలన ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.అలాగే పదోన్నతులు కల్పించాలని,రేష్నలైజేషన్ వలన ఎదురవుతున్న సమస్యలు పరిష్కారం అయ్యేలా చూడాలని,వివిధ




ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీలలో సచివాలయ ఉద్యోగులకు అవకాశం కల్పించేలా కృషి చేయాలని ఉద్యోగులు కోరారు. న్యాయమైన అన్నీ సమస్యల పరిష్కారం కోసం గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయిస్ ఫెడరేషన్ తరపున కృషి చేస్తామని జానిపాషా తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న మరో ముఖ్య అతిధి ఎ.పి.యన్.జి.జి.ఓస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మరియు సచివాలయ ఉద్యోగుల ఫెడరేషన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులకు సంఘం తరపున పూర్తి స్థాయి సహకారం అందిస్తామని,సమస్యల పరిష్కారం కోసం ఎ.పి.యన్.జి.ఓస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎ.పి.జె.ఎ.సి ఛైర్మన్ కె.వి.శివారెడ్డి మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.విద్యాసాగర్ ద్రుష్టికి తీసుకొని వెళ్ళి అన్నీ విధాలా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు.సచివాలయ ఉద్యోగులకు జూనియర్ అసిస్టెంట్ పే స్కేల్ మరియు నోష్నల్ ఇంక్రిమెంట్లు కల్పించడం న్యాయమని రాష్ట్ర సంఘం తరపున ప్రభుత్వం ద్రుష్టికి తీసుకొని వెళ్తామని చెప్పారు.ఈ సమావేశంలో కడప జిలా ఏపీ ఎన్జీవోస్ ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ గారు, కడప నగర అధ్యక్షులు శ్రీ చిన్నయ్య గారు, కార్యదర్శి సైలేష్ రెడ్డి గారు ట్రెజరర్ నగార్జున గారు, గ్రామ వార్డ్ సచివాలయం జిల్లా అధ్యక్షులు హీరా మియ్య, ఉపాధ్యక్షులు తొల్ల కిరణ్, చిన్న మస్తాన్,గ్రామ వార్డ్ సచివాలయం కడప నగర అధ్యక్షులు హేమసుందర్ రాజు, కమిటీ సభ్యులు సురేష్ బాబు, సుధాకర్, పీరయ్య, అశోక్ కుమార్, నాదీమ్, కిరణ్ కుమార్ రెడ్డి, శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమలలో అగ్ని ప్రమాదాల రక్షణ మరియు భద్రత ముఖ్యం

### తుమ్మలపల్లె యూసిఐఎల్ లో 2025 జాతీయ "అగ్నిమాపక భద్రతా" వారం ముగింపు కార్యక్రమం

**వేముల మేజర్‌న్యూస్:** ప్రతి పరిశ్రమలలో అగ్ని ప్రమాదాల రక్షణ మరియు తదుపరి భద్రత చాలా ముఖ్యంమని కడప జిల్లా అగ్నిమాపక అధికారి ఇనపాల ధర్మారావు పేర్కొన్నారు.శనివారం ఉదయం వేముల మండల పరిధిలోని స్థానిక తుమ్మలపల్లె యూసిఐఎల్ (యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్) లో జరుగుతున్న జాతీయ "అగ్నిమాపక భద్రతా" వారం వారోత్సవం 2025 లో భాగంగా మరియు 70వ డి.ఏ.ఈ ప్లాటినం జూబ్లీ వేడుకలను పురస్కరించుకుని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కడప జిల్లా అగ్నిమాపక అధికారి ఇనపాల ధర్మారావు హాజరయ్యారవగా యూసీఐఎల్ యజమాన్యం ఆయనకు ఘన స్వాగతాన్ని పలికారు. అందులో భాగంగా వి.పి.ఎన్ కుమార్ శర్మ (మిల్ అదనపు సూపరింటెండెంట్) ప్రసంగంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఇనపాల ధర్మారావు మాట్లాడుతూ..పారిశ్రామిక పరిస్థితులలో అగ్ని నివారణ మరియు అత్యవసర ప్రతిస్పందనలో ఉత్తమ పద్ధతులు మరియు వ్యూహాలపై దృష్టినీ సారించారు. బహుమతుల పంపిణీ, వారం అంతటా జరిగిన వివిధ పోటీలలో విజేతలను సత్కరించారు.బహుళ భాషలలో వ్యాస రచన, నినాదం మరియు పోస్టర్ పోటీలు మరియు అగ్నిమాపక భద్రతా క్విజ్‌లు ఉన్నాయి. ఈ కార్యకలాపాలు వారం ప్రారంభంలో ఏప్రిల్ 14 నుండి ఏప్రిల్ 18 వ తేదీ వరకు జరిగాయన్నారు.విద్యుత్ అగ్ని భద్రత, గ్యాస్ కోత సంఘటనలు, అగ్నిమాపక పరికరాలు మరియు మరిన్ని అంశాలపై అగ్ని భద్రతా అవగాహనను వ్యాప్తి చేయడంలో ఉద్యోగులను నిమగ్నం చేశారు. ఆయన సహకారాన్ని



గుర్తించి, ధర్మారావును డి.ఏ.ఈ మొమెంటో మరియు శాలువాతో సత్కరించారు. అలాగే పాల్గొన్న వారందరి మరియు నిర్వాహకుల మద్దతును అభినందిస్తూ అదనపు సూపరింటెండెంట్ (పర్యావరణం/భద్రత) ఎల్. రాజేష్ కృతజ్ఞతలు తెలిపారు. అగ్ని భద్రత మరియు సహకార స్ఫూర్తిని స్మరించుకుంటూ ముఖ్య అతిథి యూసీఐఎల్ ప్రతినిధులు మరియు పోటీ విజేతలతో కూడిన గ్రూప్ ఫోటో తీసుకోవడం జరిగింది. అంతకుముందుగా జనరల్ మేనేజర్ (మిల్) హెచ్ ఓ డి సుమన్ సర్కార్ సభను ఉద్దేశించి ప్రసంగించి యుసిఎల్ లోని తన సిబ్బందిలో భద్రత మరియు అవగాహనకు కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు అగ్నిమాపక అధికారి పులివెందుల సునీల్, విజయ్ కుమార్, ఎస్.కె.శర్మ, ఎన్.వి.రాజేష్, సి.వంశీకృష్ణ, దస్తగిరి, బాల అంకన్న, రాజేశ్వర, జె.డి.కన్నన్, హనుమయ్య, డి.వెంకట లక్ష్మి, సి.శాంత, ఎస్.అతియ, సి.అమూల్య, ఆర్.చంద్రకళ, ఆర్.చంద్రకళ, ఆర్.చంద్రకళ,యు.సి.ఐ.ఎల్ యజమాన్యం,సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలో కొత్త చట్టాలు అమలు : సీఐ శ్రీనివాసులు

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** ట్రాఫిక్ నిబంధనలో కొత్త చట్టాలు అమలులోకి వచ్చాయని పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ డి శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు మరియు సిబ్బంది మలకత్తువ వద్ద వాహనదారులతో ట్రాఫిక్ అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, ట్రిపుల్ రైడింగ్ చేయరాదని, తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని, మద్యం సేవించి వాహనం నడుపరాదని తెలపడం జరిగింది. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం నడిపితే 1000 రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందన్నారు. గతంలో 100 రూపాయలు జరిమానం ఉండగా కొత్త చట్టం ప్రకారం వేయి రూపాయలు జరిమానా పెరిగిందన్నారు.



## కడప వికాస్ పాఠశాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం జరుపుకున్న విద్యార్థులు



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** కడప నగరంలో ఉన్నటువంటి వికాస్ పాఠశాలలో పిల్లలకు అవగాహన కల్పించేలా పాఠశాల ఎలక్ట్రానిక్ వ్యర్థాలను అదుపులో ఉంచడం వాటిని శాస్త్రీయంగా పారవేయడం అనే అంశంపై స్వచ్ఛత కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల కరెస్పాండెంట్ వికాస్ హరికృష్ణ పాల్గొన్నారు.. హరికృష్ణ మాట్లాడుతూ మా పాఠశాల గదులు ఆవరణ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడం, మొక్కల పెంపకం, పెరుగుతున్న ఈ- వ్యర్థాలు ఆరోగ్యం మరియు పర్యావరణం దాని ప్రభావం పై విస్తృత అవగాహన కల్పించారు . బ్యాటరీలు బల్బులు మరియు విలువైన లోహాలను ఎలక్ట్రానిక్ వంటి వ్యర్థాలను తప్పుగా పారవేయడం వల్ల కలిగే ప్రమాదకరమైన ప్రమాదాలను నివారించాలని సందేశాన్ని అందించారు. అందరూ స్వచ్ఛ్ ఆంధ్ర ప్రతిజ్ఞను తీసుకున్నారు.

## లింగారెడ్డి పల్లెలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం



**కలసపాడు మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని లింగారెడ్డి పల్లె సచివాలయ పరిధిలో పంచాయతీ కార్యదర్శి రేణుక ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ప్రజలలో పరిశుభ్రతపై అవగాహన పెంచే ఉద్దేశంతో నిర్వహించబడింది. ఈ సందర్భంగా "మంచి ఆలోచనలు - ఆరోగ్యమైన శరీరం - స్వచ్ఛమైన వాతావరణం" అనే నినాదంతో ఇంటి వద్ద, పని ప్రదేశాలలో పరిశుభ్రత పాటించడం ద్వారా మన రాష్ట్రాన్ని స్వర్ణ ఆంధ్రంగా, స్వచ్ఛ ఆంధ్రంగా తీర్చిదిద్దే సంకల్పాన్ని పునరుద్ఘాటించారు. పంచాయతీ కార్యదర్శి రేణుక మాట్లాడుతు ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రజలలో శుభ్రతపై మరింత చైతన్యం నెలకొని, ప్రజలు సహకరిస్తేనే మన పంచాయతీ ఒక నమూనా పంచాయతీగా నిలుస్తుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో సచివా లయ సిబ్బంది ప్రజలు హరిత రాయబారులు ఉపాధి కూలీలు జెడ్ఎన్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## భూముల కౌలు వేలంపాట నిర్వహించాలి



**యర్రగుంట్ల మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మాలేపాడు గ్రామంలోని గోపాలస్వామి, శివాలయం, చెన్న కృష్ణస్వామి దేవాలయాలకు సంబంధించిన సుమారు 84 ఎకరాల దేవాదాయ భూములు ఉన్నాయి. ప్రస్తుతం ఈ భూములను కొందరు వ్యక్తులు పంటలు పండించుకుంటూ కౌలు చిత్తు లేకుండా అక్రమంగా వినియోగిస్తున్నారు.ఒకకాలంలో ఈ దేవాలయాలు అంగరంగ వైభవంగా ఉండి, నిత్య పూజలు జరుపుకునేవి. కానీ ప్రస్తుతం ధూప, దీప, నైవేద్యాలకు కూడా నోచుకోలేని పరిస్థితిలో ఉన్నాయి. ఈ విషయాన్ని గ్రామ జనసేన నాయకుడు ఈసమడుగు ఆదినారాయణ జమ్మలమడుగు నియోజకవర్గ జనసేన పార్టీ కోఆర్డినేటర్ దేరంగుల జగదీష్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన దేరంగుల జగదీష్ వెంటనే కడపలోని దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ కు వివరాలు వివరించారు, స్పందించిన అసిస్టెంట్ కమిషనర్ ప్రొద్దుటూరులోని ఈవోకు ఫోన్ చేసి, మాలపాడు గ్రామంలో ప్రజల సమక్షంలో భూములపై వేలం నిర్వహించాలని ఆదేశించారు. అదే విధంగా, పాడుబడిన దేవాలయాలను వేలం ద్వారా వచ్చే ఆదాయంతో మరమ్మతులు చేయడంతో పాటు, అవసరమైతే దేవాదాయ శాఖ నుంచి అదనంగా పదిలక్షల రూపాయలునిధులు మంజూరు చేసి గుడులను పునఃనిర్మించేందుకు సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు

# ఎలక్ట్రానిక్ వేస్ట్‌ను మున్సిపల్ సిబ్బందికి అందించాలి




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఎలక్ట్రానిక్ వేస్ట్ ను మున్సిపల్ సిబ్బంది కి అందించాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తెలిపారు. శనివారం స్థానిక టిబి రోడ్ లోని అన్న క్యాంటీన్ వద్ద స్వచ్ఛ ఆంధ్ర ం స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర ం స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తారని వివరించారు. ప్రజలు, వ్యాపారులు ఇళ్ళలో గాని, షాపులలో గాని ఎక్కడైనా ఈవేస్ట్ (పాడైపోయిన మరియు వాడకుండ పక్కన వేసినటువంటి అన్ని ఎలక్ట్రానిక్ వస్తువులు) ఉన్నట్లు అయితే వాటిని ఇంటి వద్ద కాని, కార్యాలయాలలో కాని, పాపులలో కాని వేరు చేసి ఉంచితే పురపాలక సేకరణ సిబ్బంది వచ్చి సేకరిస్తారని  వివరించారు. టిబి రోడ్డు అన్న కాంటీన్ దగ్గర, శివాలయం ఎదురుగా మరియు గాంధీ పార్క్ దగ్గర ఇ-వేస్ట్ ని తీసుకోవడానికి కియాస్క్ (ఇ-వెస్ట్ డబ్బులు) ఏర్పాటు చేశామని, కావున ప్రజలు ఈ ప్రాంతాలలోకి ఇ-వేస్ట్ ని తీసుకొని వచ్చి అందులో వేయాలని కోరారు. ప్రజలు పనికిరాని, పాడైపోయిన, వాడకుండ, పక్కన వేసినటువంటి అన్ని ఎలక్ట్రానిక్ వస్తువులు (వాషింగ్ మిషన్లు, ఫ్రిడ్జ్ లు, కూలర్లు, టీ.వీ లు, ఎల్.ఇ.డి బల్బ్ లు, పాత మొబైలు ఫోన్ లు, చార్జర్ లు, పాత రేడియో లు, బ్యాటరీలు, కీ బోర్డులు మొదలగు అన్ని రకముల వస్తువులు) పురపాలక ఇ-వేస్ట్ సేకరణ సిబ్బందికి కాని (లేదా) పై తెలిపిన ప్రాంతాలలో ఏర్పాటు చేసిన కియోస్క్ లో వేసి సహకరించి పర్యావరణాన్ని కాపాడటంలో సహకారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకంలో పనిచేసిన కూలీలకు డబ్బులు ఎప్పుడిస్తారో!!

### సిపిఐ మండల కార్యదర్శి సునీల్ కుమార్




**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండలం లోని ఉపాధి హామీ పథకంలో పనిచేసిన కూలీలకు ఉపాధి హామీ చట్టం కింద చేస్తున్న పని కి, తగిన కూలీ డబ్బులు వెంటనే విడుదల చేయాలని సీపీఐ మండల కార్య దర్శి గుడిమె సునీల్ కుమార్ డిమాండ్ చేశారు శని వారం కలసపాడులో ఆయన పత్రికల తో మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు ఉపాధి కూలీలపట్ల వివక్ష చూపుతున్నారని ఆయన పేర్కొన్నారు కూలీల పట్ల ఉపాధి హామీ చట్టం అమలు చేయడం లో నిర్లక్ష్యం గా వ్యవహరించే వారి పట్ల ఉన్నతాధికారులు స్పందించి వెంటనే ఉపాధి హామీ డబ్బులు విడుదల చేసి కూలీల ను ఆదుకోవలని ఆయన డిమాండ్ చేశారు.

# ముద్దనూరు స్టేషన్ సందర్శించిన డి.ఎస్.పి



**ముద్దనూరు మేజర్‌న్యూస్:** జమ్మలమడుగు డిఎస్పి వెంకటేశ్వరరావు శనివారం ముద్దనూరు పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఇక్కడి పోలీస్ అధికార సిబ్బందితో మాట్లాడారు. ఫ్యాక్షన్ గ్రామాలపై నిఘా ఉంచాలని సూచనలు అందించారు. అలాగే రౌడీషీటర్లు, చెడు ప్రవర్తన కలిగిన వ్యక్తులపై నిఘా ఉంచి, ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా తగు చర్యలను తీసుకోవాలని ఇక్కడి సీఐ దస్తగిరి, ఎస్సై మైనుద్దీన్, ఏఎస్ఐ శ్రీనివాసులు, లతోపాటు పోలీస్ సిబ్బందికి తెలియపరచడం జరిగింది.

# అనాధ వృద్ధులకు అన్నదాన వితరణ చేయడం ఒక వరం లాంటిది..!

### డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చిన్ని..



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని తెలుగంగ కాలనీలో ఉన్నటువంటి ఆనంద వసతి గృహం నందు అనాధ వృద్ధులకు అన్న ప్రసాద వితరణ చేయడం ఒక వరం లాంటిదని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చిన్ని తెలిపారు. నవ మాసాలు మోసి తన బిడ్డలను నియోజకవర్గంలో గౌరవ ప్రతిష్టలు చేకూర్చేలా నిరంతరం కష్టపడి తల్లిదండ్రులను వయోవృద్ధులుగా ఉన్నప్పుడు ఇంటి నుంచి తరిమి వేయడం వల్ల వృద్ధాప్యంలో జీవనోపాధి కలిగించేందుకు శరీరము సహకరించని వృద్ధులను చేరదీసి వారికి ఆశ్రయం కల్పించిన బద్వేల్ పట్టణంలోని తెలుగు గంగ కాలనీలో ఆనంద వసతి గృహం వారిది ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నా తల్లి గారైన ముడియం సుబ్బమ్మ 7వ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు ముడియం చిన్ని కోడలు ముడియం స్వప్న వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం వసతి గృహంలో ఉన్న వృద్ధులకు  అన్నదాన ప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగిందిఅని తెలిపారు. ఈ సందర్భంగా వారి  కుటుంబ సభ్యులు మాట్లాడుతూ... ఆసరా కోల్పోయిన అనాధ వృద్ధులకు తన వంతు సహాయ సహకార ఎల్లవేళల అందిస్తామని వారన్నారు వృద్ధులకు తినుబండారాలను మరియు వృద్ధులకు రుచికరమైనటువంటి భోజనాన్ని వారి కుటుంబ సభ్యుల చేతుల మీదుగా వృద్ధులకు అందజేశారు వారి తల్లిగారి అయినటువంటి ముడియం సుబ్బమ్మ వర్ధంతి సందర్భంలో గత ఏడు సంవత్సరముల నుండి పేదలకు వృద్ధులకు అన్నదాన కార్యక్రమాల్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కుమారుడు ముడియం లక్ష్మీనరసయ్య కోడలు రత్నమ్మ మనవడు కోటపాటి నరసింహ నిత్యమని కుమార్తెలు కోటపాటి అచ్చమ్మ వైఫ్ ఆఫ్ లక్ష్మీ నరసయ్య కుమారి మనవరాళ్లు రోహిత గీత లక్ష్మి మహేంద్ర కార్తిక్ తదితరులు కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది ఆనంద నిలయం ఇంచార్జ్ పిడతల రవికుమార్ పాల్గొన్నారు.

# గొంటువారిపల్లెలో త్రాగునీటి కోసం అవస్థలు

### గ్రామాలను అభివృద్ధి చేస్తాం....ప్రజలకు కష్టాలను దూరం చేస్తాము అన్న నాయకులు ఎక్కడ....

### ఎండాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులు వెంటనే స్పందించాలి ట్యాంకర్ల ద్వారా గ్రామాల్లో నీరందించాలి.. గ్రామస్తుల ఆవేదన



**కాశినాయన, మేజర్‌న్యూస్:** కాసినాయన మండలం గొంటు వారిపల్లె గ్రామములో గ్రామప్రజలు త్రాగునీటి కోసం అవస్థలు పడుతున్నారు. గ్రామములో బోర్లకు నీరుసరిగా రాక,వచ్చిన నీరు ఎప్పుడొస్తాయో తెలవక కులాయిల దగ్గర ఎదురుచూస్తున్నారు. మహిళలు కూలి పనులకు వెళ్లివచ్చి ఇంట్లో నీళ్లు లేక ఎక్కడ నీళ్లు దొరుకుతాయి అని వెతుకులాడుకొని బిందెలతో తెచ్చుకోవాల్సిన పరిస్థితి  ఏర్పడింది.నీటికోసం మహిళలు కూలి పనులను సైతం ఎగ్గొట్టాల్సివస్తుందేమో అని వాపోతున్నారు.పశువులకు, గొర్రెలకు నీళ్లు దొరక్క కష్ట తరం అయింది.అధికారులు వెంటనే స్పందించి నీటి సమస్య తీర్చాలని,ఎండాకాళాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులు, నాయకులు  గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా నీళ్లు అందించాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

# తోట్టిగారి పల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమం..!




**బద్వేల్ రూరల్, మేజర్ న్యూస్ :** స్వచ్ఛంద స్వర్ణాంధ్ర  కార్యక్రమం భాగంలో శనివారం తోట్టిగారి పల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని తోటి గారిపల్ల వనంపుల సచివాలయం పరిధిలోని అయ్యవారిపల్లె ప నందు స్వచ్యాంద్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం మరియు వ్యాధి నిరోధక టీకాల పర్యవేక్షణ అదేవిధంగా ఎన్సీడీసీడీ సర్వే భాగంలో డాక్టర్ జై వినయ్ కుమార్ మరియు హెల్త్ ఎడ్యుకేటర్ బి. వెంగయ్య పర్యవేక్షించి నిరుపయోగంగా ఉన్న  ఎలక్ట్రికల్ వస్తువులైనటువంటి ఏ విధంగా డిస్పోర్ట్ చేయాల్సింది వారికి వివరించారు. వాటిని డిస్పోజల్ చేయకుంటే వాటి వలన కలిగే నష్టాలను గురించి ప్రజలకు అవగాహన కల్పించి ర్యాలీలు నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలచే ప్రతిజ్ఞ చేయిడమైనది అదేవిధంగా టీకాలు కార్యక్రమంలో భాగంగా వ్యాధి నిరోధ టీకాలు సరైన సమయంలో సరైన టీకాలు వేస్తున్నారా లేదా అనేది పర్యవేక్షించి వ్యాధి నిరోధక టీకాలు యొక్క ప్రాముఖ్యతను గురించి లబ్దిదారులకు వివరించడమైనది అదేవిధంగా గ్రామం నందు జరుగు సంక్రమణ ఆ సంక్రమణ వ్యాధుల యొక్క సర్వేను గురించి పర్యవేక్షించి వైద్య సిబ్బందికి తగిన సలహాలు సూచనలు ఇవ్వడం అయినది ఈ కార్యక్రమంలో డాక్టర్ జె.వినయ్ కుమార్ హెల్త్ ఎడ్యుకేటర్ బి వెంగయ్య ఏఎన్ఎమ్స సిహెచ్ఓ ఆశా కార్యకర్తలు సచివాలయం సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్రతోనే జమ్మలమడుగు స్వచ్ఛ మున్సిపాలిటీ సాధ్యం : మున్సిపల్ కమిషనర్




**జమ్మలమడుగు మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈరోజు స్వర్ణాంధ్ర -స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం ర్యాలీ నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ రోజు స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛఆంధ్ర- స్వచ్ఛ మున్సిపాలిటీ కార్యక్రమం ప్రతి ఒక్కరూ తూచా తప్పకుండా పాటిస్తేనే జమ్మలమడుగు మున్సిపాలిటీ స్వచ్ఛ మున్సిపాలిటీగా రూపు దిద్దుకుంటుందని,అందుకుప్రతి ఒక్కరు కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ తెలిపారు.ఈరోజు ముఖ్యమంత్రి ఆదేశాలతో ప్రతి 3వ శనివారం స్వచ్ఛంధ్ర స్వర్ణాంధ్ర ప్రత్యేక కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులు,మున్సిపల్ సిబ్బంది మెప్మా సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు సచివాలయ సిబ్బంది అందరూ కలిసి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించి స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పట్టణంలో పాత ఎలక్ట్రానిక్ వస్తువులను సేకరించే కార్యక్రమం నిర్వహించారు. ఎలక్ట్రానిక్ వేస్ట్ వస్తువుల వల్ల ప్రజల ఆరోగ్యం మరియు పర్యావరణానికి కలిగే దుష్ప్రభాల గురించి ప్రజలకు వివాహ వివరణ కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, ఉద్యోగులు, సిబ్బంది, సచివాలయ అడ్మిన్లు సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# భావితరాల భవిష్యత్తు సీఎం చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు

### మంచూరు సూర్యనారాయణ రెడ్డి



**అట్లూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినం సందర్భంగా ఆయనకు ఆదివారం బద్వేల్ నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకుడు మంచూరు సూర్యనారాయణ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ వ్యక్తిత్వం మీ పని బలంతో రాష్ట్ర శ్రేయస్సు, ప్రతిష్టను పెంచాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని భారతదేశంలో కెల్లా నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దాలని మీరు పడే కృషి, పట్టుదల దూరదృష్టితో ఆలోచించే మీరు రాష్ట్ర ప్రజల కుటుంబాలలో పలు మార్పులను తీసుకురావాలని ప్రజా సంక్షేమంపై దృఢ సంకల్పంతో ముందుకెళ్తున్న మీకు భగవంతుడు ఎల్లప్పుడూ సంపూర్ణ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని దేవున్ని ప్రార్థించారు.